ప్రజాశక్తి

శుక్రవారం 15 ఆగస్టు 2025
8 పేజీలు




శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

నేటి నుంచి ఉచిత బస్సు ప్రయాణం..!

మంత్రి నారాయణ ప్రారంభం - 454 బస్సుల్లోనే అనుమతి

రాష్ట్ర ప్రభుత్వం సూపర్ సిక్స్ అమల్లో కీలకమైన మహిళలకు ఉచిత ఆర్‌టిసి బస్సు పథకానికి ప్రభుత్వం నేటి నుంచి శ్రీకారం చుట్టింది. రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పి.నారాయణ నేటి సాయంత్రం ఆర్‌టిసి బస్టాండ్‌లో లాంచనీయంగా ప్రారంభించనున్నారు. ఇప్పటికే ప్రభుత్వం . జిఒ ఆర్‌టి నెం. 2196 విడుదల చేసింది . స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మహిళలకు అమలు చేయనున్నారు.. పల్లె వెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, సిటి ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్, ఎక్స్‌ప్రెస్ సర్వీసులకు ఉచితంగా అనుమతించనున్నారు. ఇది కేవలం జిల్లా సరిహద్దుల వరకు మాత్రమే అమలు చేయనున్నారు. ప్రయాణ సమయంలో మహిళలకు జీరో టికెట్ ఇస్తారు. అందుకు అయ్యే ఖర్చు ఎపిఎస్‌ఆర్‌టిసికి ప్రభుత్వం చెల్లిస్తుంది. ఇప్పటికే వివిధ రాయితీల కింద ప్రభుత్వం ఆర్‌టిసి చెల్లించాల్సిన బకాయిలు భారీగా ఉన్నట్లు తెలుస్తోంది....

ప్రజాశక్తి- నెల్లూరు ప్రతినిధి :రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాలకు అమలు చేయడానికి ఒక్కో అడుగు ముందు కేస్తుంది. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా రాష్ట్రంలోని మహిళలకు ఉచిత బస్సు సదుపాయం కల్పిస్తు న్నారు. . ఇప్పటికే ఏడాది దాటిపో యింది. నేడు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అమలు చేస్తున్నారు. . ఇప్పటికే ఆర్‌టిసి అధికారులు ఇందుకు సంబంధి ంచిన విధి విధానాలు రూపొం దించారు. ఇందుకు సంబంధించి సోమవారం ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ జిఒ విడుదల చేసిన విషయం తెలిసిందే. ఇందులో బాగంగా జిల్లాలోని నెల్లూరు డిపో1, నెల్లూరు డిపో 2, కావలి, ఆత్మకూరు, కందుకూరు, కావలి, ఉదయగిరి, డిపోల పరిధిలో మొత్తం 642 బస్సులు నడుస్తున్నాయి. ఇందులో పల్లె వెలుగు బస్సులు 341, అల్ట్రా పల్లెవెలుగు 31,



ఎక్స్‌ప్రెస్ 82 బస్సులు నడుస్తున్నాయి. వీటిల్లో మహిళలు ఉచితంగా ప్రయాణం చేయొచ్చు. జిల్లా సరిహద్దుల వరకు మాత్రమే దీనిని అనుమతిస్తారు .మహిళలకు జీరో టికెట్‌ను కండక్టర్ ఇస్తారు. ఎంత మంది (పయాణం చేస్తున్నారు. లెక్కలు

'చలో కరేడు' వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

వార్త 2లో

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణతో

ప్రజాస్వామ్యానికి ప్రమాదం

ప్రజాశక్తి -నెల్లూరు

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రజాస్వామ్యానికి ప్రమాదం అని, దొడ్డి దారిన అమలు చేస్తున్న పౌరసత్వ చట్ట సవరణను వ్యతిరేకిస్తూ సిపిఎం రూరల్ కమిటీ ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్టాండ్ వద్ద నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు ,సిపిఎం రూరల్ కార్య దర్శి కొండా ప్రసాద్ మాట్లాడారు. పౌరుల ఓటు హక్కు ను ప్రశ్నించే నిబంధనలు ఎస్ ఐ ఆర్‌లో ఉన్నాయన్నారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ వల్ల అనే కమంది తాను భారత పౌరుడిని నిరూపించుకోవాల్సిన బాధ్యత ఓటర్ల పై ఉంటుందన్నారు. ఇది ముమ్మాటికి



ర్యాలీ నిర్వహిస్తున్న సిపిఎం నాయకులు

రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును నిరాకరించడమేనన్నారు. ఓటరు జాబితాను పూర్తిగా పరిశీలించకముందే బీహార్ లో పెద్ద ఎత్తున విదేశీ ఓటర్లు ఉన్నట్టు కొన్ని మీడియా సంస్థలు, ఆర్‌ఎస్‌ఎస్ అనుబంధ సంఘాలు ప్రచారం ప్రారంభించాయన్నారు. ఈ ప్రచారాన్ని ఎన్నికల సంఘం ఖండించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంద న్నారు. మరో రెండు నెలల్లో బీహారులో జరగనున్న ఎన్నికల్లో ఎన్‌డిఎ కూటమి అధికారాన్ని నిలబెట్టుకోవడానికి బిజెపి ఆర్‌ఎస్‌ఎస్ మతతత్వ అజెండాను వేగవంతంగా అమలు చేయడానికి మార్గం సుగమం చేసుకోవడానికి ఈ ఎస్ ఐ ఆర్‌ను ఉపయోగిం చుకుంటున్నాయని విమర్శించారు. ఇప్పటికైనా ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర

మిగతా వార్త 2లో

సమర్థవంతంగా సాగునీటి వ్యవస్థ నిర్వహణ

వార్త 8లో



బిఆర్ ఆక్స్‌ఫర్డ్‌లో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు

ప్రజాశక్తి-కందుకూరు : పట్టణంలోని పామూరు రోడ్డులోని బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ ఒలంపియాడ్ స్కూల్లో గురువారం ముందస్తు శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బాల బాలికలు శ్రీకష్ణుడు, గోపికల చక్కటి వేషధారణలతో అలరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల ఛైర్మన్ ఉన్నం భాస్కరరావు, విద్యాసంస్థల డైరెక్టర్ జి.బాల భాస్కర రావు మాట్లాడుతూ కృష్ణాష్టమి విశిష్టతను వివరించారు. విద్యాసంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు,డైరెక్టర్ బి.నరేంద్రబాబు,పాఠశాల డీన్, ప్రిన్సిపాల్స్, సిబ్బంది ఉన్నారు.

ఓటరు జాబితా ప్రత్యేక సవరణతో ప్రజాస్వామ్యానికి ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

సవరణ పేరుతో ఓటర్స్ ను తొలగించే ప్రయత్నం ఆపాలని డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు కే .పెంచల నరసయ్య, కే .సతీష్, నాగేశ్వర్ రెడ్డి, ఎం. సుధాకర్ ,సంపత్ కుమార్. షాహినా బేగం , ఎస్.కె రఫీ ,ఎన్ మాలకొండయ్య. ఎస్.కె శంషాద్ ,కోటేశ్వరరావు, సురేష్, వి ఎస్.బాబు. నరసింహారెడ్డి ,శివాజీ, పి శ్రీనివాసులు, లవన్ కుమార్.ఎస్ కే రత్నం.కష్ణమూర్తి, జై ప్రకాష్. వై ఈశ్వరయ్య. పిచ్చయ్య.నారాయణరెడ్డి. కష్ణ ఉన్నారు.

కుళాయి కనెక్షన్లు క్రమబద్ధీకరణ

ప్రజాశక్తి - నెల్లూరు కార్పొరేషన్

నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో తాగునీటి కుళాయి కనెక్షన్లను క్రమబద్ధీకరించి పన్నుల వసూళ్లను వేగవంతం చేయాలని ఇంజనీరింగ్ విభాగం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు రహంతు జానీ, శేషగిరిరావు లు ఆదేశించారు. కార్పొరేషన్ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో ఇంజనీరింగ్ విభాగం, హౌసింగ్ , టిడ్ కో అధికారులు, వార్డు సచివాలయ అమెనిటీస్ కార్యదర్శులతో వారాంతపు సమీక్ష నిర్వహించారు.ఇంజినీరింగ్ విభాగం డి.ఈ.ఈలు ముజాహిద్దీన్, ప్రసాద్, సుధేష్ణ, అసిస్టెంట్ ఇంజనీర్లు, వార్డు సచివాలయ అమెనిటీస్ కార్యదర్శులు, ఫిట్టర్లు పాల్గొన్నారు.



వధూవరులను ఆశీర్వదిస్తున్న ఎంఎల్ఏ ఇంటూరి

వధూవరులకు ఆశీర్వాదం

లింగసముద్రం : లింగసముద్రం గ్రామంలో సజ్జల మాల్యాద్రి, కోటమ్మ కుమా రుడు శ్రీనివాసరావు వివాహ కార్యక్ర మానికి ఎంఎల్ఏ ఇంటూరి నాగేశ్వరరావు గురువారం హాజర య్యారు. నూతన వధూవరులను నాగేశ్వరరావు ఆశీర్వదించారు.లింగసముద్రంలో కామినేని పెద్ద అంజయ్య కుమారుడు హరికష్ణ వివాహం సందర్భంగా పెండ్లి కుమారుని ఇంటి వద్ద జరిగిన నలుగు కార్యక్రమానికి ఎంఎల్ఏ ఇంటూరి నాగేశ్వరరావు హాజరై పెళ్లి కుమారుడిని ఆశీర్వదించారు. మండల పార్టీ అధ్యక్షులు పూరిమిట్ల గురునాథం,గ్రామ పార్టీ అధ్యక్షుడు గాలంకి ప్రసాద్, అడపా రంగయ్య, బింకం శేషయ్య,కిలారి రమణయ్య, జంపాల శివ, చెంబేటి రమేష్ పాల్గొన్నారు.

'చలో కరేడు' వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

ప్రజాశక్తి -నెల్లూరు

కరేడు ప్రాంతంలో ఇన్‌డోసోల్ పరిశ్రమ స్థాపనకు భూ సేకరణ ఆలోచన విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 18వ తేదీ నిర్వహిస్తున్న చలో కరేడు కార్యక్రమం విజయవంతం చేయాలని కోరుతూ ముద్రించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. గురువారం నగరంలోని డాక్టర్ రామచంద్రారెడ్డి భవన్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు మూలం రమేష్, చంద్ర రాజగోపాల్ పాల్గొన్నారు. ప్రభుత్వం బలవంతంగా కరేడు గ్రామంలో భూ సేకరణకు పాల్పడుతుందని మూలం రమేష్ విమర్శించారు. ఆ గ్రామంలో జిల్లా అధికారులు సభ నిర్వహించిన ప్రభుత్వానికి ఒక్క సెంటు భూమి కూడా ఇచ్చేది లేదని, ఎక వాక్య తీర్మానం చేస్తే దానిని పట్టించుకోకుండా బలవంతంగా భూ సేకరణకు పాల్పడటం దారుణమన్నారు. స్థానిక శాసనసభ్యుడు ఆ ప్రాంత ప్రజల్లో చీలిక తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారన్నారు.అయినా ఆ గ్రామంలో ప్రజలందరూ ఏకమై ఎటువంటి పరిస్థితుల్లోనూ భూమిని ఇచ్చేందుకు అంగీకరించడం లేదన్నారు. ఆ ప్రాంత ప్రజల నిర్ణయాన్ని వామపక్ష పార్టీలు, రైతు సంఘాలు బలపరుస్తున్నా యన్నారు. ఈ గ్రామ ప్రజలకు, రైతులకు రాష్ట్రంలోని అన్ని ప్రజాసంఘాలు, రైతు సంఘాలు మద్దతు ఇస్తూ ఈ నెల 18న చలో కరేడు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కరేడు గ్రామం లో ప్రభుత్వం చట్టవిరుద్ధంగా భూ సేకరణకు పాల్పడు తుందని ఏపి రైతు సంఘం సీనియర్ నాయకుడు చంద్ర రాజగోపాల్ అన్నారు.బంగారు పంటలు పండే 8400 ఎకరాల భూమిని ఇన్డో సోల్ కంపెనీ కి కూటమి ప్రభుత్వం కట్టబెట్టేందుకు సిద్ధపడ్డుతుందన్నారు. ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రజలందరూ వ్యతిరేకిస్తూ న్నారన్నారు. వేలాది మందికి ఉపాధి కల్పిస్తున్న ఈ భూములను కార్పోరేట్ కంపెనీలకు అప్పజెప్పే ప్రయత్నం ప్రభుత్వం విరమించు కోవాలన్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు 4000 ఎకరాల భూమిని వైఎస్ జగన్ బినామీలకు కట్టబెట్టేందుకు సిద్ధపడ్డుతున్నారని ఆరోపణ లు చేసిన టిడిపి నేడు అధికారంలోకి వచ్చిన వెంటనే 8400 ఎకరాల భూమిని ఇచ్చేందుకు ముందుకు రావడం దారుణమన్నారు. భూమిని అందజేయడమే కాకుండా 30శాతం రాయితీ ఇస్తున్నట్లు ప్రకటించడం దుర్మార్గమన్నారు.ఇన్డో సోల్ కంపెనీ ఏర్పాటు చేయాలనుకుంటే ఎన్నో బీడు భూములు ఉన్నాయన్నారు. పంటలు పండే భూమిని ఈ పరిశ్రమ స్థాపనకు కేటాయించడం సరైన కాదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, గోగుల శ్రీనివాసులు, సిపిఐ నాయకులు దామ అంకయ్య షాన్వాజు, రాంబాబు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఐదుగురికి గాయాలు

ప్రజాశక్తి-కందుకూరు :

పట్టణంలోని పామూరు రోడ్డులోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఐదుగురు వ్యక్తులు గాయపడ్డారు. గొర్రె పిల్లల లోడుతోబొలెరో ఆటో వెళుతూ హఠాత్తుగా ఎన్టీఆర్ విగ్రహం వద్ద కాంప్లెక్స్ లోకి దూసుకు వెళ్ళింది. కాంప్లెక్స్ ఎదుట గా ఉన్న వ్యక్తులపైకి వాహనం దూసుకు పోవడంతో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. కాంప్లెక్స్ ఎదుట ఉంచిన వాహనాల పైకి ఆటో దూసుకెళ్లింది. వాహనాలు అన్ని నుజ్జునుజ్ అయ్యాయి. గాయపడిన ఐదుగురు వ్యక్తులను కందుకూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా డాక్టర్ల వైద్య సేవలు అందించారు. వీరిలో ఒక వ్యక్తికి తీవ్ర గాయాలు కావడంతో ప్రమాద పరిస్థితుల్లో ఉన్నారు. కందుకూరు పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



దుకాణంలోకి దూసుకెళ్లిన వాహనం

నేటి నుంచి ఉచిత బస్సు ప్రయాణం..!

(మొదటి పేజీ తరువాయి)

తేలుతాయి. అనంతరం ప్రభుత్వం ఆర్‌టిసికి మహిళలు తిరిగిన దానికి నగదు చెల్లిస్తుంది. ఇప్పటికే జర్నలిస్టులు, స్వాతంత్ర్య సమరయోధులు, వికలాంగులు, ఇలా అనేక మంది రాయితీలతో ఆర్‌టిసి బస్సు ప్రయాణ సదుపాయం కల్పిస్తోంది. ఇందుకు సంబందించి ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఆర్‌టిసికి ప్రభుత్వం బకాయి ఉంది. ప్రభుత్వం ఎక్కువ రోజులు కసరత్తు చేసి ఉచిత బస్సు పథకం ప్రవేశపెట్టింది. . కొన్ని బస్సుల్లో ఉచిత సదుపాయం కల్పించడం లేదు. నాన్-స్టాప్ సీర్వీసులు, ఇంటర్ స్టేట్ బసుల్లో ప్రయాణం కుదరదు. తిరుపతి- నెల్లూరు, గూడూరు- నెల్లూరు, కావలి- నెల్లూరు, కావలి- కందుకూరు ఇలా అనేక ప్రాంతాలకు నాన్‌స్టాఫ్ సర్వీసులు నడుపుతున్నారు. ఇందులో ఉచితంకు అవకాశం లేదు. ప్రభుత్వం ప్రకటించిన బస్సుల్లో కేవలం జిల్లా సరిహద్దుల వరకే ఉచితం వర్తిస్తుంది. కాంట్రాక్ట్ క్యారేజ్, చార్ట్ ప్యాకేజ్ టూర్లు చెల్లవు. కొందరు మహిళలందరూ కలిసి టూర్ వేసుకుంటారు. విహార యాత్రలు, వివాహాలు, పుణ్య క్షేత్రాలకు కలిసి వెళుతుంటారు. ఇలాంటి వాటికి ఉచితం వర్తించదు. సప్తగిరి ఎక్స్‌ప్రెస్, ఆల్ట్రా డీలక్స్, సూపర్ లగ్జరీ, స్టార్ లైనర్, అన్ని ఏసి బస్సుల్లో ఉచితం వర్తించదు.

నేడు మంత్రి ప్రారంభం

ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పి. నారాయణ నేడు సాయంత్రం 5 గంటలకు లాంచనీయంగా ప్రారంభిస్తారు. ఆర్‌టిసి ప్రధాన బస్టాండ్ సెంటర్‌లో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. నెల్లూరు రూరల్ ఎంఎల్ఏ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, కలెక్టర్ ఒ. ఆనంద్, అర్‌టిసి రీజినల్ ఛైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి తదితరులు పాల్గొననున్నారు. ఇందుకోసం ఆర్‌టిసి అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు.

ప్రశంసా పత్రాలు అందజేత



ప్రజాశక్తి-కందుకూరు : పారాచూట్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ సంస్థ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పలు రాష్ట్రాలలో సమాజానికి సేవలు అందిస్తున్న స్వచ్ఛంద సేవకులను గుర్తించి వారిని నేషనల్ ఎక్స్లెన్స్ సర్వీస్ అవార్డు 2025 కి ఎంపిక చేసి వారికి ప్రశంసా పత్రాలు అందజేస్తున్నారు.మన కందుకూరు పట్టణానికి చెందిన శ్రీరామ సాయి బాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ రవ్వా శ్రీని వాసులు ,ఆల్ ఇండియా వాసవి సత్ర సముదాయల మీడియా ఛైర్మన్ డాక్టర్ చక్కా వెంకట కేశవరావు, మేక్ ఏ చేంజ్ సొసైటీ అధ్యక్షులు పబ్బిశెట్టి వెంకట సురేష్‌లను ఈ అవార్డుకు ఎంపిక చేసి వారికి ఆన్లైన్ ద్వారా ప్రశంసాపత్రాలు పంపించారు.ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలు మాట్లాడుతూ తాము చేస్తున్న వివిధ రకాల సేవా కార్యక్రమాలను గుర్తించి మమ్మల్ని ఎంపిక చేసిన వారికి కతజ్ఞతలు తెలిపారు.ఈ అవార్డు రావడానికి ముఖ్య కారణం గత కొన్ని సంవత్సరాలుగా వివిధ రకాల సేవా కార్యక్రమాలు చేయడం వలన వచ్చిందన్నారు. ప్రముఖులు అవార్డు గ్రహీతలకు అభినందనలు తెలిపారు.

సోమిరెడ్డితో పెళ్లకూరు భేటి

ప్రజాశక్తి -నెల్లూరు

టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు , సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిను టిడిపి సీనియర్ నేత, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, జోన్ 1 కోఆర్డినేటర్ పెళ్లకూరు శ్రీనివాసులు రెడ్డి మార్యాదపూర్వకంగా కలిశారు. గురువారం ఆయనను కలిసి పుష్పగుచ్చాలిచ్చారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఆయనను ఏపీ కనీస వేతన బోర్డు చైర్మన్ గా నియమించింది. ఈ నేపథ్యంలో ఆయన సోమిరెడ్డిని కలిశారు. ఆయనను చంద్రమోహన్‌రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

Form No. 1
(See Rule 5)
IN THE FAMILY COURT OF KALPETTA WAYANAD, KERALA
OP No. 147/2025

Pramodkumar M
Rep by POA ...Petitioner
AND
Sajeela Thalluvana ...Respondent

To,
Sajeela Thalluvana, Aged 40 years, D/o Gopi, 23 Old Pension Lain, NTR Statue, Fathekhan Pett, R B Bakery, Darggamitta, Nellore, Andhra Pradesh-524 003 (Police Station 4 Town Limit)

Whereas the above named petitioner has instituted a petition against you, as set out in the petition (annex the petition).

You are hereby required of file in this Court an appearance in person or a Vakalathnama within 3 weeks from the service of this summons upon you. And whereas the suit will be placed for directions on the board of the judge on the 23rd day of September 2025.

You are hereby summoned to appear before the Judge to answer the petitioner's claim on the said 23rd day of September 2025 at 10.30 O'clock in the forenoon.

Take notice that on the day before mentioned the petition may be Ordered to be set down on board on the same day or any subsequent day as "undefended" and you will be liable to have a decree or Order passed against you.

Principal Judge at Family Court, Kalpetta aforesaid, this the 13th day of August 2025.

By Order of the Court
SHERISTADAR
FAMILY COURT, KALPETTA

In The Court of the III Addl. District Judge : Nellore
E.P. No. 902 / 2022
ARC No. 218 / 2020

M/s. Shriram Transport Finance Company Ltd, having office at 3rd Floor, Om Santhi Towers, Ritwik Enclave, A.K.Nagar, Nellore. Rep. by its G.P.A. Holder and Authorized Signatory **Korrapati Madhava** - D.Hr / Claimant

Vs

1. Gurajala Venkata Surendra
2. Gurajala Srinivas
- J.Drs / Respondents

వేలం ప్రకటన

పై నెంబరున డిక్రీ హోల్డర్ డిక్రీ బాకీ రాబట్టు కొనుటకు 2వ జె.డి.ఆర్. తాలూకు ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని **తే08-09-2025ది** న **ఉదయం 10.30 గంటల** నుండి **సాయంత్రం 5 గంటల** లోపల పై తెలిపిన కోర్టులో బహిరంగ వేలం పాట జరుపబడును. కావున పాటదారులు ఎవ్వరైనా వేలంపాటలో పాల్గొని పాటపాడుకొనవచ్చును.

SCHEDULE

Sri Potti Sriramulu Nellore District, Nellore Registration District, Nellore Sub-Registrar Office, Nellore-II (U) or Nellore Bit-II, Ward -16, Block-3, House No.16-3-1544, Plot No.33, Sy.No.1078/1 of House site is **bounded by :- East :** Layout Road, **South :** Layout Road, **West:** House and Site of Kotamma, **North :** House and Site of Pavurallu Ramanamma, Within these boundaries an extent of 333 Sq. Yrds of House Site including all easement rights therein.

DHR Value of Rs.50,00,000/-
Amin Value of Rs.1,65,00,000/-
Market Value of Rs.34,96,500/-

కె.విద్యాధర్, ఎల్.ఎల్.ఎం.,
డిక్రీ హోల్డర్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

రైతులకు అండగా కూటమి ప్రభుత్వం..

ప్రజాశక్తి-కొడవలూరు



కూటమి ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తుందని డెల్టా ప్రాంతమైన కోవూరు కు ఎమ్మెల్యేగా ఉంటూ నా అదృష్టం కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి అన్నారు. ఆమె గురువారం కొడవలూరు మండలం, నార్త్ రాజుపాలెం లో రైతు విజయోత్సవ ర్యాలీలో పాల్గొని మాట్లాడారు. రైతన్నలకు ఇటీవల అన్నదాత సుఖీభవ కార్యక్రమం కింద మొదటి విడతలో 7000 రూపాయలు నగదు అందజేశామన్నారు. సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయిందని వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి అన్నారు. ఈ విజయోత్సవ ర్యాలీకి నియోజకవర్గ నలుమూలల నుండి వందలాది ట్రాక్టర్లతో రైతులు ర్యాలీలో పాల్గొన్నారు. ఈ ర్యాలీ రాజుపాలెం సెంటర్ నుండి మార్కెట్ యార్డ్ వరకు నినాదాలతో నిర్వహించారు.ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వంలో నీటిపారుదల వ్యవస్థను వ్యవసాయాన్ని నిర్వీర్యం చేశారు. నేడు రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు అంతంతమాత్రంగా ఉన్న ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలలో ప్రతి ఒక్కటి ఒక్కొక్కటిగా అమలు చేస్తూ వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ రైతన్నలకు భరోసానిస్తూ కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తుంది అన్నారు. రైతులకు వ్యవసాయ ఖర్చును తగ్గించి దిగుబడును పెంచేందుకు విప్లవాత్మకమైన సాంకేతికతను రైతులకు అందించి దిగుబడులు పెంచే విధంగా చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకోనున్నారు. అదేవిధంగా అత్యంత నాణ్యమైన సాంకేతికత కల పరికరాలను సబ్సిడీలతో రైతులకు అందించారన్నారు. అత్యధిక రైతులు కలిగిన డెల్టా ప్రాంతమైన కోవూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించటం నా అదష్టం అన్నారు. నియోజకవర్గంలో రైతులు ఇబ్బందులు పడకుండా చివరి ఆయకట్టు వరకు నీరు అందిస్తున్నామన్నారు. అదేవిధంగా కాలువలు నీరు పారకుంటే విపిఆర్ ఫౌండేషన్ ద్వారా అడిగిన వెంటనే కాలవలను కూడిక తీయడం జరుగుతుందన్నారు. కోవూరులో షుగర్ ఫ్యాక్టరీ పెద్ద సమస్య అయిందని అది గత 13 సంవత్సరాల నుంచి మూసి వేయడంతో అందులో పరికరాలు పాడవడం జరిగింది. ఈ సమస్యపై ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని దానికి ఎవరు ఇబ్బంది పడకుండా పరిష్కారం చేస్తారని హామీ ఇచ్చారన్నారు. కార్యక్రమంలో కోవూరు నియోజకవర్గ రైతులు, టిడిపి బిజెపి జనసేన నాయకులు పాల్గొన్నారు.

శ్రీజ్వాలాముఖి దేవస్థానం చైర్ పర్సన్ గా రాజేశ్వరి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు



పుష్పగుచ్చం అందజేస్తున్న చైర్ పర్సన్ రాజేశ్వరి

మండలంలోని వరిగొండ దేవల్లమిట్ట ప్రాంతంలో కొలువైన శ్రీ జ్వాలాముఖి అమ్మవారు ఆలయ చైర్ పర్సన్ గా అదే గ్రామానికి చెందిన కోడూరు రాజేశ్వరి నియమితులయ్యారు. చైర్ పర్సన్ గా రాజేశ్వరి గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. చైర్ పర్సన్ గా నియమితులైన రాజేశ్వరిని సర్వేపల్లి శాసనసభ్యులు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. తనను చైర్ పర్సన్ పదవికి ఎంపిక చేసిన ఎమ్మెల్యే చంద్రమోహన్ రెడ్డికి చినబాబి రెడ్డి, రాజేశ్వరి దంపతులు కృతజ్ఞతలు తెలియజేశారు. టీడీపీ సీనియర్ నాయకులు, సొసైటీ మాజీ చైర్మన్ కోడూరు శ్రీనివాసులు రెడ్డి సతీమణి రాజేశ్వరిని శ్రీ జ్వాలాముఖి ఆలయ చైర్ పర్సన్ పదవి వరించడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నూతన చైర్ పర్సన్ మాట్లాడుతూ ఎమ్మెల్యే సోమిరెడ్డి సహకారంతో ఆలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పదంలో నడిపిస్తానని పేర్కొన్నారు. భక్తులు సౌకర్యార్థం ఆలయ ప్రాంగణంలో కళ్యాణ మండపం నిర్మాణం చేపట్టేందుకు తన వంతు కృషి చేస్తానని చైర్ పర్సన్ రాజేశ్వరి తెలిపారు. కార్యక్రమంలో దేవాదాయ ధర్మదాయ శాఖ కార్యనిర్వహణాధికారి తాతా శ్రీనివాసులు, భక్తులు, టీడీపీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

In the Court of the Principal Civil Judge (Junior Division) : Kovur
O.S.No. 119 / 2023

Uppuluru Malakondaiah - Plaintiff
Vs
Tiruveedhula Karthik - Defendant

Notice

To,
Tiruveedhula Karthik
S/o **Rama Krishna Prasad,**
Employee and resident of Gamallapalem, Damegunta Village and Post, Kodavaluru Mandal, SPSR Nellore District.

పై నెంబరున వాది మీ నుండి ప్రామిసరి నోటు బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే26-08-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

సిహెచ్.శరత్, B.Com., L.L.B.,
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.

In the Court of the Principal Civil Judge (Junior Division) : Kovur
O.S.No. 393 / 2023

Uppuluru Malakondaiah - Plaintiff
Vs
Tiruveedhula Karthik - Defendant

Notice

To,
Tiruveedhula Karthik
S/o **Rama Krishna Prasad,**
Employee and resident of Gamallapalem, Damegunta Village and Post, Kodavaluru Mandal, SPSR Nellore District.

పై నెంబరున వాది మీ నుండి ప్రామిసరి నోటు బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే26-08-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

సిహెచ్.శరత్, B.Com., L.L.B.,
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.

షార్ట్‌సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

ప్రజాశక్తి-కొడవలూరు

కొడవలూరు మండలం, గండవరం గ్రామంలోని గాడి కాయలు కాలనీలోని గోళ్ల ప్రసాద్ ఇల్లు గురువారం షార్ట్ స ర్క్యూట్‌తో కాలిపోయింది. ఈ విషయం తెలుసుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభి రామిరెడ్డి హుటాహుటిన అక్కడికి వెళ్లి బాధితులను పరామర్శించి 10,000 రూపాయల ఆర్థిక సహాయం చేశారు. అంతేకాకుండా ప్రభుత్వం నుంచి వాళ్లకి ఇల్లు నిర్మించుకొనుటకు తన వంతు కృషి చేస్తానన్నారు.ఈ సంఘటనలో దేవస్థానం చైర్మన్ ఆలం మాలకొండయ్య, ఇరిగేషన్ ప్రెసిడెంట్ కంచి ఈశ్వర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు బచ్చు సురేష్ , జగన్మోహన్ రెడ్డి, గ్రామస్తులు ఉన్నారు.



ఎన్నికైనా నూతన కమిటీ ఉన్న దృశ్యం

కౌలు రైతు సంఘం నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో గురువారం కౌలు రైతు సంఘం మండల మహాసభ జరిగింది. కార్యక్రమంలో భాగంగా కౌలు రైతు సంఘం నూతన కమిటీ ఎన్నికను నిర్వహించారు. ఈ కమిటీ కార్యదర్శిగా విస్సా మునుస్వామి, అధ్యక్షులుగా పరిశిబోయిన లక్ష్మయ్య, సహాయ కార్యదర్శులుగా గరికపాటి సురేష్, చింతల కేశవులు, ఉపాధ్యక్షులుగా వేగూరు యానాదయ్యలు ఎన్నికయ్యారు. ఇందూరు పల్లి రమణయ్య, కనపర్తి ఆనంద్, కోరికల శ్రీనివాసులు, గంటా యోహాను లను సభ్యులుగా ఎన్నుకున్నారు. అనంతరం కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ముత్యాల గురునాథం మాట్లాడుతూ జిల్లాలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, కౌలు రైతులకు ఎల్ఐసి కార్డులను ఇవ్వాలని సిపిఎం తరపున డిమాండ్ చేశారు. కౌలు రైతులందరికీ అన్నదాత సుఖీభవ ఇవ్వాలని ప్రభుత్వం ద్వారా వచ్చే పథకాలు వారికి అందించి బ్యాంకు ద్వారా సబ్సిడీ రుణాలను అందించాలని కోరారు.కార్యక్రమంలో కౌలు రైతు సంఘం సీనియర్ నాయకులు పొట్టేపాలెం చంద్రమౌళి, తుళ్లూరు గోపాల్, పట్టణ కార్యదర్శి పోతంశెట్టి శ్రీనివాసులు, సిఐటియు మండల కార్యదర్శి చల్ల కొలుసు మల్లికార్జున రావు, పలువురు కౌలు రైతులు, మండల సిపిఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



150 అడుగుల జెండాతో ర్యాలీ

ప్రజాశక్తి-రాపూరు

స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని జెమ్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆధ్వర్యంలో 150 అడుగుల తిరంగా ర్యాలీ నిర్వహించారు. మొదట జెమ్స్ స్కూల్‌లో పిల్లలందరితోను ఈ కార్యక్రమం మొదలు చేసి, కాపువీధి, సిద్దల్లయ్య సెంటర్, పడమటి వీధి, పాత బస్టాండ్, బాలాజీ కాంప్లెక్స్ మీదుగా 'మేర భారత్ మహాన్' నినాదాలతో ఈ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జెమ్స్ అధినేత మునేంద్ర మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశ సమైక్యతను, సమగ్రతను స్కూల్ దశ నుండే పిల్లల్లో దేశ భక్తి పెంపొందేలా ప్రతి సంవత్సరం తిరంగా ర్యాలీ చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో సిఐ సత్య నారాయణ, రాపూరు ఎంఇఒ, అధ్యాపక సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



సోలార్ లైట్లు ప్రారంభం

ప్రజాశక్తి కొడవలూరు

కొడవలూరు మండలం,లిసోలార్ లైట్లు వెంకన్నపురం పంచాయతీ నందు, వారి సిఎస్ఆర్ నిధులతో ఏర్పాటు చేసిన, 255 సోలార్ స్ట్రీట్ లైట్స్"గురువారం జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ ప్రారంభించారు.నెల్లూరు పార్లమెంటు సభ్యులు శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నెల్లూరు జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ చైర్మస కృష్ణయ్య, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర ,నెల్లూరు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఉన్న ఊరి కోసం కృష్ణయ్య లాగా పని చేస్తే రాష్ట్ర ముఖ్యమంత్రి చేపట్టిన పి 4 కార్యక్రమం విజయవంతం అవుతుందని అన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు ,అధికారులు పాల్గొన్నారు.

నేటి నుంచి రామలింగాపురం అండర్‌బ్రిడ్జి మూత

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని, 19వ డివిజన్ లో రామలింగాపురం అండర్ బ్రిడ్జ వద్ద రూ.59 లక్షల వ్యయంతో సి.సి. రోడ్డు పనులకు శంకుస్థాపన చేశామని, నేటి నుంచి ఆ ప్రాంతంలో రాకపోకలు బంద్ చేస్తున్నామని టిడిపి నేత కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వై.ఓ.నందన్. తెలిపారు. గురువారం ఆ ప్రాంతంలో రోడ్డుకు ఇరువురు శంకుస్థాపన చేశారు. ప్రజలు , వాహనదారుల కోరిక మేరకు నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ప్రత్యేక చొరవతో రామలింగాపురం అండర్ బ్రిడ్జి అధ్వానంగా ఉన్న రోడ్డును పరిశీలించి, సమస్యకు శాశ్వత పరిష్కారంగా రూ.59 లక్షలతో సి.సి.రోడ్డు పనులను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని గిరిధర్‌రెడ్డి అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఏడాదిలోనే 19వ డివిజన్ లో రూ 5.34 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేశామన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి ఎల్లవేళలా మీ ఆశీస్సులు ఉండాలన్నారు. నెల్లూరు రూరల్ అభివృద్ధికి సహకరిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడుకి, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి, యువ నేత, రాష్ట్రమంత్రివర్యులు నారా లోకేష్ కి, రాష్ట్రమంత్రివర్యులు పొంగూరు నారాయణకి నెల్లూరు రూరల్ ప్రజలపక్షాన నా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో నగర మాజీ మేయర్ నందిమండలం భానుశ్రీ, క్లస్టర్ ఇన్‌ఛార్జి నూకరాజు మదన్ కుమార్ రెడ్డి, టిడిపి నాయకులు దార్ల వెంకటేశ్వర్లు, కో క్లస్టర్ ఇన్‌ఛార్జ ఖాదర్ బాషా, స్థానిక కార్పొరేటర్ మారంరెడ్డి జ్యోతి ప్రియ, 19వ డివిజన్ టిడిపి అధ్యక్షుడు బొప్పూరు ప్రసాద్, పాల్గొన్నారు.

భారీ వర్షాలతో అప్రమత్తం

అధికారులకు జెసి ఆదేశాలు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్నిశాఖల అధికారుల అప్రమత్తంగా ఉండాలని జాయింట్ కలెక్టర్ కె కార్తీక్ ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో డిజాస్టర్ మేనేజ్మంట్ కమిటీ సమావేశం నిర్వహించారు. జెసి మాట్లాడుతూ రాష్ట్రంలో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు, ఉరుములతో కూడిన వర్షాలు కురిసే అవకాశం వుందని అమరావతి వాతావరణ కేంద్రం హెచ్చరిక నేపథ్యంలో జిల్లాలోని అధికారులందరూ ఎటువంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ప్రధానంగా గతంలో ఏయే ప్రాంతాలు వర్ష ముంపునకు గురయ్యాయో, ఆ ప్రాంతాలపై ప్రత్యేక దష్టిపెట్టేలా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆ ప్రాంతాల వివరాలు సిద్ధం చేసుకోవాలన్నారు. చేపలవేటకు వెళ్లకుండా మత్స్యకారులను అప్రమత్తం చేయాలని మత్స్యశాఖ జేడీకి సూచించారు. విద్యుత్‌శాఖ అధికారులు విద్యుత్ తీగలు, స్తంభాలను పరిశీలించుకుని, ఎక్కడ్కెనా మరమ్మతులకు గురై వుంటే వెంటనే సత్వర చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో తాగునీటికి ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అంటువ్యాధులు ప్రబలకుండా వైద్యాధికారులు అన్ని మందులను సిద్ధంగా వుంచుకోవాలని సూచించారు. పోలీసు, రెవెన్యూశాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏవైనా ఇబ్బందులుంటే జిల్లా కేంద్రంలో 1077/ 7995576699, 0861 2331261 కంట్రోల్ రూం నెంబర్లను, డివిజన్, మండల కేంద్రాల్లోని కాల్ సెంటర్లు, స్థానిక సచివాలయాల్లో సంప్రదించాలని సూచించారు. ఈ సమావేశంలో డిఆర్‌వో హుస్సేన్‌సాహెబ్, జెడ్‌పి సిఇఓ మోహన్‌రావు, మత్స్యశాఖ జెడి శాంతి, విద్యుత్‌శాఖ ఎస్ఇ విజయన్, ఇరిగేషన్, సోమశిల, తెలుగుగంగప్రాజెక్టు ఎస్ఇలు దేశ్‌నాయక్, వెంకటరమణారెడ్డి, రాధాకృష్ణారెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్‌రెడ్డి, జిల్లా ఉద్యానవనశాఖ అధికారి సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి



ప్రజాశక్తి-కోవూరు

కూటమి ప్రభుత్వ పాలనలో గ్రామీణ యువత ఉపాధి కల్పనకు పెద్ద పీట వేస్తున్నామని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. స్థానిక వై కె కె ఆర్ డిగ్రీ కళాశాలలో ఎపి స్కిల్ డెవలెప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ కోవూరు నియోజకవర్గ పరిధిలో నిర్వహించిన ఈ జాబ్ మేళాలో వందలాదిగా యువతీ, యువకులు హాజరయ్యారు. ఈ జాబ్ మేళాలో పాల్గొన్న ఐటి, ఫార్మా, మార్కెటింగ్ కంపెనీ ప్రతినిధులు, 110 మంది స్థానిక యువకులను ఎంపిక చేసుకున్నారు. జాబ్స్ కు ఎంపికైన వారికి ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ యువత తమ ప్రతిభను పారిశ్రామిక సంస్థలకు పరిచయం చేసుకునేందుకు జాబ్ మేళాలు దోహదపడతాయన్నారు. జాబ్ మేళాలో పాల్గొనడం ద్వారా కేవలం ఉద్యోగం మాత్రమే కాకుండా ఇంటర్న్‌షిప్‌లు, శిక్షణ, కెరీర్ గైడెన్స్ లాంటి అదనపు అవకాశాలు కూడా లభిస్తాయన్నారు. ఇంటర్వ్యూ సందర్భంగా కంపెనీల ప్రతినిధులు అడిగే ప్రశ్నలకు నేర్పు ఓర్పులతో సమాధానాలు చెప్పాలని ఆమె యువతకు సూచించారు. ఆశించిన జాబ్ రాకపోయినంత మాత్రాన నిరాశ పడొద్దన్నారు. చదువుకొని నిరుద్యోగులుగా ఉండడం కన్నా. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. టెక్నాలజీ, పరిశ్రమలు, సేవా రంగాలలో యువతకు ఎన్నో కొత్త అవకాశాలు వస్తున్నాయన్నారు. ఏ రంగంలోనైనా విజయం అనేది ఒక్క రోజులో సాధించేది కాదన్నారు. యువతలోని సామర్థ్యాన్ని గుర్తించి వారికి అవకాశాలు కల్పించాలని ఎంప్లాయ్స్ రిక్రూట్మెంట్ కోసం విచ్చేసిన కంపెనీల ప్రతినిధులకు సూచించారు. యువత ప్రతిభను మెరుగు పరుచుకొని వారి సేవలను వినియోగించుకోవాలన్నారు. జాబ్ మేళాలో పాల్గొన్న యువతీ యువకులు ఉద్యోగ అవకాశం అనే తమ కలలను సాకారం చేసుకోవాలని ఆశీర్వచనాలు అందజేశారు. ఈ జాబ్ మేళాలో ఎపి స్కిల్ డెవలెప్మెంట్ కార్పొరేషన్ జిల్లా అధికారి అబ్దుల్ ఖయ్యూమ్, పెన్నా డెల్టా ఛైర్మెన్ జెట్టి రాజగోపాలరెడ్డి, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు ఇంతా మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగన్‌కు రాజకీయ సమాధి:మంత్రి ఆనం

..రెండు జెడ్‌పిటిసిలు టిడిపి కైవసం
..మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



మాట్లాడుతున్న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

ప్రజాశక్తి - నెల్లూరు ప్రతినిధి

మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి తమ సొంత జిల్లాలోనే ప్రజలు రాజకీయ సమాధి చేశారని, అక్కడ వచ్చిన జెడ్‌పిటిసి ఫలితాలు రుజువు చేస్తున్నాయని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. గురువారం తన నివాసంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్ర పులివెందుల, ఒంటిమిట్ట లో జరిగిన స్థానిక సంస్థల ఉప ఎన్నికల ఫలితాలు చూస్తే, ప్రజలు జగన్ ను ఎలా అడ్డుకట్ట వేశారో అర్థం అవుతుందన్నారు. ప్రతి పక్షం హోదా లేని నాయకుడు జగన్ అన్నారు. భారత రాజ్యాంగం విలువ, విశ్వసనీయత గడిచిన ఎన్నికల్లో ఏంటో కూటమి ప్రభుత్వం కు వచ్చిన రిజల్ట్స్ చూస్తే తెలుస్తుందని, పులివెందుల ప్రజలు స్వచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకున్నారని తెలిపారు. జగన్ ఇష్టారాజ్యం గా మాట్లాడటం చూస్తే అయన మానసిక స్థితి పై బాధ వేస్తుంది అన్నారు. పట్టుమని 11 సీట్లు ఇచ్చిన జగన్ టీంలో మార్పు కనిపించలేదన్నారు. వాక్ స్వాతంత్ర్యం ఉందని ఎలా బడితే ఆలా మాట్లాడితే సహించేది లేదన్నారు. ఎన్నికల కమిషన్ దగ్గర నుండి చిన్న స్థాయి పోలింగ్ అధికారిని దుమ్మెత్తి పోసిన జగన్, రిజల్ట్స్ చూస్తే ఆ బాధ ఇంకా ఎక్కువ ఉందన్నారు. . జగన్ ముఖ్యమంత్రి పై వాడిన పదజాలం సభ్య సమాజం సహించదన్నారు. రాజకీయలతో పదవి, వయసు, గెలుపు ఓటమి తో పోల్చడం అనేది రాజ్యాంగం లోనే లేదని, ప్రజలు సుపరిపాలన కోరిన అన్ని రోజులు పరిపాలన దక్షిత కలిగిన నాయకులు సేవ చేస్తూనే ఉంటారన్నారు. ఒంటిమిట్ట, పులివెందుల జరిగిన ఎన్నికలు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఏమి మార్చవని, ప్రజాస్వామ్యం విలువలు కాపాడుకునే ఎన్నికలన్నారు. గతం లో ఓటర్ల ను పోలింగ్ స్టేషన్ లకు కూడా రానీయకుండా ఎన్నికలు జరిపిన తీరు సిగ్గుచేటు అన్నారు. గెలుపు ఓటములు ప్రజాస్వామ్యం లో సర్వ సాధారణమని, చిన్న పెద్ద కూడా తెలియకుండా, తండ్రి సామాన్యులు, అలాంటి వ్యక్తి నీ పట్టుకొని నోటికొచ్చినట్లు మాట్లాడడం సభ్యత కాదన్నారు. పులివెందులలో ఒక మహిళ, నీకు నీ పార్టీకి డిపాజిట్ లు కూడ గల్లంతు అయ్యేలా చేసిందన్నారు. గతంలో ఎంపీటీసీ, జెడ్‌పిటిసి, ఎంపీపీ ఎన్నికలు ఎలా జరిగాయో గుర్తు తెచ్చుకోవాలని, ... నామినేషన్ కూడా వేయకుండా చేసి, అభ్యర్థులను కిడ్నాప్ చేసిన ఘనత జగన్‌దేనన్నారు. . 11 మంది అభ్యర్థులు పోటీ లో ఉన్నారు అంటే ప్రజాస్వామ్యంకు మా ప్రభుత్వం ఎంత విలువ ఇస్తుందో తెలుసుకోవాలన్నారు. సుపరిపాలన లో గడప గడప కు వెళ్లి 1.20 లక్షలు మంది ఇంటికి వెళ్ళి గడప తట్టి... అడిగాము మా పాలన గురుంచి.... పార్టీలకు అతీతంగా, మతాలకు అతీతంగా... చివరికి నీకు ఓటు వేసిన వాళ్లు కూడా మాకే మద్దతు తెలుపుతున్నారు..

పారిశుధ్యం అధ్వానం..

ప్రజాశక్తి-నెల్లూరు

నెల్లూరు నగరంలోని పలుచోట్ల పారిశుధ్యం అధ్వానంగా ఉంది. ఆత్మకూరు బస్టాండ్, పెద్దబజార్, చిన్న బజార్, సంతపేట, తదితర ప్రాంతాలలో చెత్త, మురుగు ఎక్కువగా ఉంది. దీంతో దోమలు స్వైరవిహారం చేస్తున్నాయి. ఇకనైనా సంబంధిత అధికారులు పారిశుధ్య మెరుగునకు కృషిచేయాలని పలువురు కోరుతున్నారు.



రైతులకు సాగునీరు అందించండి

కలెక్టర్‌కు సిఎం చంద్రబాబు ఆదేశం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

జిల్లాలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా సాగునీటి వ్యవస్థను సమర్థవంతంగా నిర్వహించేందుకు కలెక్టర్, ఇంజినీరింగ్ అధికారులు, సాగునీటి సలహామండళ్ల సభ్యులు సమిష్టిగా పనిచేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిలుపునిచ్చారు. గురువారం సాయంత్రం అమరావతి సచివాలయం నుంచి సిఎం వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ కాన్ఫరెన్సుకు కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ వీసీ హాలు నుంచి కలెక్టర్ ఆనంద్, జాయింట్ కలెక్టర్ కార్తీక్, జిల్లాలోని సాగునీటి సలహామండలి సభ్యులు, ఇంజినీరింగ్ అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబు సాగునీటి వ్యవస్థ సమర్థ నిర్వహణకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు సాగునీటి సలహామండలి సభ్యులకు దిశానిర్దేశం చేశారు. జిల్లాలో సాగునీటి కాలువల్లో పూడికతీత పనులు, చెక్‌డ్యామ్‌లు, చెరువుల మరమ్మతులు వెంటనే చేపట్టాలని ఆదేశించారు. మరమ్మతు పనులను ముందుగానే గుర్తించి పూర్తిచేయాలన్నారు. జలాశయాల వద్ద మెయింటెనెన్స్ పనులను ఎప్పటికప్పుడు పరిశీలించుకుని అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. సాగునీటి సలహామండలి సభ్యులందరూ సాగునీటి నిర్వహణలో కీలకంగా పనిచేయాలని, రైతులను భాగస్వామ్యం చేసుకుంటూ పనిచేయాలని సూచించారు. సోమశిల, కండలేరు జలాశయాల నుంచి చివరి పంట వరకు సాగునీటిని అందించడం, భవిష్యత్‌లో సాగునీటి ఇబ్బందులు లేకుండా ప్రణాళికాబద్ధంగా భూగర్భజలాలను పెంచడంపై ప్రత్యేకంగా దృష్టిసారించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో డిఆర్‌ఒ హుస్సేన్ సాహెబ్, సోమశిల, పెన్నా, కనుపూరు ప్రాజెక్టు కమిటీల చ్కెర్మన్లు వేలూరు కేశవచౌదరి, జెట్టి రాజగోపాల్‌రెడ్డి, చిన మస్తానయ్య, ఇరిగేషన్, సోమశిల, తెలుగుగంగప్రాజెక్టు ఎస్ఈలు దేశ్‌నాయక్, వెంకటరమణారెడ్డి, రాధాకష్ణారెడ్డి, పలువురు ఇంజనీరింగ్ అధికారులు, ప్రాజెక్టు కమిటీల వైస్‌చైర్మన్లు, డిస్ట్రిబ్యూటరీ కమిటీల సభ్యులు పాల్గొన్నారు.



విద్యుత్ దీపాలంకరణతో కలెక్టరేట్

స్వాతంత్ర్య దినోత్సవానికి సర్వం సిద్ధం

..ముస్తాబైన పోలీస్ పరేడ్ మైదానం
..విద్యుత్ కాంతులతో కలెక్టరేట్,
..పతాకాన్ని ఆవిష్కరించనున్న మంత్రి నారాయణ

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు సర్వం సిద్ధమైంది. శుక్రవారం పోలీస్ పరేడ్ మైదానంలో జరగనున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలకు అద్దం పడుతూ శకటాలను ప్రదర్శించనున్నారు. విశిష్ట సేవలు అందించిన ప్రభుత్వ ఉద్యోగులు, సిబ్బందికి మంత్రి నారాయణ చేతుల మీదుగా పురస్కారాలు అందించనున్నారు. వీఐపీలు, అవార్డు గ్రహీతలు, మీడియా, విద్యార్థులు కూర్చునేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. శుక్రవారం ఉదయం 9 గంటలకు మంత్రి నారాయణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరిస్తారు. అనంతరం ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తారు. విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహిస్తారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని నగరంలోని కలెక్టరేట్ తో పాటు పలు ప్రభుత్వ కార్యాలయాలను విద్యుత్ దీపాలతో అందంగా ముస్తాబు చేశారు. పోలీస్ పరేడ్ మైదానంలో ఏర్పాట్లు ఎప్పటికప్పుడు జాయింట్ కలెక్టర్ కార్తీక్ పర్యవేక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. విద్యుత్ శాఖ, అగ్నిమాపక శాఖల అధికారులు అన్ని ముందస్తు చర్యలు చేపట్టారు. నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో తాగునీరు, శానిటేషన్, మరుగుదొడ్లు ఏర్పాట్లను పూర్తి చేశారు. ఏ ఒక్కరికి కూడా ఇబ్బందులు లేకుండా వేడుకలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు కలెక్టర్ ఆనంద్ ఆధ్వర్యంలో జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది.

ఆశావర్కర్ల సంబరాలు

ప్రజాశక్తి-అల్లూరు

మండల పరిధిలో గురువారం అల్లూరులోని బసవరెడ్డి శంకరయ్య స్మారక భవనంలో ఆశా వర్కర్లు రాష్ట్ర ప్రభుత్వానికి సిఎం చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలియజేస్తూ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఆశా వర్కర్స్ యూనియన్ పోరాటాల పలితంగానే రూ.150000 గ్రాడ్యువిటీ, 180 రోజులు వేతనంతో కూడినట్టి సెలవులు 62 సంవత్సరాలు వయోపనిమితి వంటివి సాధించుకున్నామని, వీటన్నిటికీ సంబంధించిన జిఒ నెంబర్ 94, 12వ తేదీ మంగళవారం కూటమి ప్రభుత్వం విడుదల చేసిందని సిఐటియు ఆశా వర్కర్ల జిల్లా ఉపాధ్యక్షురాలు కంచుబట్ల విజయలక్ష్మి అన్నారు. ఎపి ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి దుగ్గిరాల అన్నపూర్ణమ్మ మాట్లాడుతూ ఆశా వర్కర్ల సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి మిగిలిన ఆరు జిఒలను కూడా ఇవ్వాలని పేర్కొన్నారు. ఆశా వర్కర్లకు ప్రభుత్వ పథకాలు అందాలని కనీస వేతనం చెల్లించి ఉద్యోగ భద్రత కల్పించాలని వర్కర్స్ దశల వారి పోరాటాలతో జిఒలను




మాట్లాడుతున్న ఆశావర్కర్ల జిల్లా ఉపాధ్యక్షురాలు విజయలక్ష్మి

సాధించుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో సిపిఎం అల్లూరు, దగదర్తి మండలాల కమిటీ కార్యదర్శి గోపసాని రమేష్, టౌన్ కార్యదర్శి షైక్ రషీద్, ఆశా వర్కర్లు సునీతమ్మ, సుగుణమ్మ, రాధమ్మ, విజయమ్మ, పద్మ, ఇందిరమ్మ, ప్రశాంతి, వెంకటరమణమ్మ, రమ, శైలమ్మ, శీనమ్మ, సుప్రజ, రాజమ్మ, తదితరులు పాల్గొన్నారు.

వెరికోస్ వీన్స్ సమస్యకు ఆధునిక వైద్యం

ప్రజాశక్తి-కావలి

వెరికోస్ వీన్స్ సమస్యకు ఆధునిక వైద్యం అందుబాటులో ఉందని ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ వై.సుదర్శన్ రెడ్డి తెలియజేశారు. కావలి పట్టణంలోని శ్రీ చైతన్య డిగ్రీ కళాశాలలో గురువారం ది పూర్ పీపుల్స్ వాలంటరీ ఆర్గనైజేషన్ అధ్యక్షులు డాక్టర్ చేవూరు చిన్న ఆధ్వర్యంలో నెల్లూరు మెడికవర్ హాస్పిటల్ సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. పై శిబిరంలో నెల్లూరులోని మెడికవర్ హాస్పిటల్ ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ వై.సుదర్శన్ రెడ్డి శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల విద్యార్థులకు 'పవర్ పాయింట్ ప్రజెంటేషన్'తో వైద్యంపై అవగాహన కల్పిస్తూ వెరికోస్ వీన్స్ అనగా కాళ్ళలోని సిరలు ఉబ్బి, మెలి తిరిగి, చర్మం పైనుండి స్పష్టంగా కనిపించడం.. ఇవి సాధా రణంగా నొప్పిలేకుండా ఉంటాయి కానీ కొన్నిసార్లు నొప్పి, అసౌకర్యం లేదా దురద వంటి లక్షణాలు కనిపించ వచ్చునని, ఇవి కాళ్ళలో ఎక్కువగా కనిపిస్తాయి కానీ శరీరంలోని ఇతర భాగాలలో కూడా రావచ్చని ఆయన అన్నారు. అలాగే సుగర్‌పై అవగాహన కల్పిస్తూ తరచుగా మూత్ర విసర్జన, అధిక దాహం, వివరించలేని బరువు తగ్గడం, అధిక అలసట, దృష్టి మసక బారడం, గాయాలు నయం కావడానికి ఎక్కువ సమయం తీసుకోవడం, తరచుగా ఇన్ఫెక్షన్లు రావడం వంటి విలక్షణాలు కలిగి ఉంటే వైద్యులను సంప్రదించాలని ఆయన సూచించారు. శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల డైరెక్టర్ పి.జానకిరామ్ మాట్లాడుతూ సంపూర్ణ ఆరోగ్యానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. సుగర్ వ్యాధి (మధుమేహం) నివారణకు లేదా నియంత్రణకు సులభ చికిత్స అనేది లేదు కానీ కొన్ని జీవనశైలి మార్పులు, వైద్య పర్య వేక్షణతో దానిని నిర్వహించవచ్చని, సరైన ఆహారం, క్రమం తప్పకుండా వ్యాయామం, బరువు నియంత్రణ, వైద్యుల సలహా మేరకు మందులు తీసుకోవడం ద్వారా సుగర్ వ్యాధిని



మాట్లాడుతున్న డాక్టర్ వై.సుదర్శన్‌రెడ్డి

నియంత్రించవచ్చున్నారు. ది పూర్ పీపుల్స్ వాలంటరీ ఆర్గనైజేషన్ అధ్యక్షులు చేవూరు చిన్న మాట్లాడుతూ యుక్త వయస్సులోనే ధూమపానం అలవాటు చేసుకోవడం వల్ల సుగర్ వ్యాధి బారిన పడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఆహారంలో తగు జాగ్రత్తలు తీసుకోవడం వల్ల మధుమేహ వ్యాధి అదుపులో ఉంటుందన్నారు. షుగర్ వ్యాధిపై అప్రమత్తంగా ఉండాలని సమాజంలో షుగర్ వ్యాధిగ్రస్తులు సంఖ్య నానాటికి పెరిగి పోతుందన్నారు. సుగర్ వ్యాధిపై అవగాహన కలిగి అప్రమత్తంగా వుండాలని కోరారు. నెల్లూరులోని మెడికవర్ హాస్పిటల్ సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత సుగర్, బిపి, ఇసిజి వైద్య శిబిరాన్ని కళాశాల డైరెక్టర్ పి.జానకిరామ్ ప్రారంభించారు. అనంతరం వంద మంది పైగా సుగర్, బిపి, ఇసిజి టెస్టులను ఉచితంగా చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పి.వి. రావు, ఎం రవికాంత్, మెడికవర్ హాస్పిటల్ ల్యాబ్ టెక్నీషియన్, పి ఆర్ ఒ, విద్యార్థులు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.



డిజిటల్ మ్యాపింగ్

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

ఎఎస్‌పేటలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ హజరత్ సయ్యద్ ఖాజా రహమతుల్లా నాయబ్ రసూల్ స్వాముల వారి దర్గా ఆస్తుల పరిరక్షణ, అభివృద్ధికి రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ హాజీ షేక్ అబ్దుల్ అజీజ్ ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారని, అందులో భాగంగా డిజిటల్ మ్యాపింగ్ కోసం చైర్మన్ ఆదేశించడంతో, దర్గా ప్రాంతాన్ని గురువారం మండల సర్వేయర్లతో సర్వే పనులను ప్రారంభించినట్లు దర్గా ఇఒ షేక్.మొహమ్మద్ హుస్సేన్ తెలిపారు. యావత్ భారతదేశంలో ఎంతో ప్రసిద్ధిగాంచిన, ఈ దర్గాకు అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు చైర్మన్ ప్రత్యేక చొరవ చూపుతున్నారని, త్వరలో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారన్నారు. సర్వే అనంతరం పూర్తి హద్దుల నివేదికను చైర్మన్‌కు అందజేయనున్నట్లు ఇఒ తెలిపారు. కార్యక్రమంలో మండల సర్వేయర్ అజీద్, అసిస్టెంట్ సర్వేయర్ ముజీర్, దర్గా సిబ్బంది, సర్వే సిబ్బంది స్థానికులు భక్తులు పాల్గొన్నారు.

సమగ్ర పోషక యాజమాన్యంపై శిక్షణ

ప్రజాశక్తి-అనంతసాగరం

మండలంలోని రేవూరు గ్రామంలో ఆత్మ వారి సౌజన్యంతో మండల వ్యవసాయ అధికారిణి శైలజకుమారి సమగ్ర పోషక యాజమాన్యంపై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వరిలో సమగ్ర పోషక యాజమాన్యం, సమగ్ర నీటి యాజమాన్యం, సమగ్ర తెగుళ్ల యాజమాన్యం ,సమగ్ర పురుగుల యాజమాన్యం గురించి రైతులకు తెలియజేశారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారిణి కె.కృష్ణవేణి, విఎఎ ఎం.శ్రావణి పాల్గొన్నారు.



విద్యార్థులకు చెక్కులు ఇచ్చిన కెనరాబ్యాంకు వారు

స్కాలర్‌షిప్ చెక్కులు అందజేత

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

ఎఎస్‌పేట జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలకు సంబంధించిన 2024-25 విద్యా సంవత్సరం గానూ ఎస్‌సి, ఎస్‌టి బాలికలలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థినులకు స్థానిక కెనరా బ్యాంక్ వారి ఆధ్వర్యంలో స్కాలర్షిప్ అందజేశారు. పులిపాకల పూజిత 10వ తరగతి, లాలం. అంజన 9వ తరగతి, చిచ్చు.మౌనిక 8వ తరగతి విద్యార్థునులకు రూ.5వేల చొప్పున, పాణెం ప్రహల్య 7వ తరగతి, పులి జాహ్నవి 6వ తరగతి, మద్దు అనన్య 5వ తరగతి విద్యార్థినిలకు విద్యార్థినులకు రూ.3వేల చొప్పున అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.రుక్మిణి, బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ రత్నకుమారి, మేనేజర్ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

పలు కార్యక్రమాల్లో ఎంఎల్‌ఎ కృష్ణారెడ్డి

ప్రజాశక్తి-కావలి



కావలి పట్టణానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి - శ్రీదేవి చౌదరి దంపతుల కుమార్తె అఖిల రాజ్ నిశ్చితార్థ వేడుక కార్యక్రమం కావలి పట్టణంలోని గాయత్రీ నగర్ ఎస్ఎంకే కళ్యాణ మండపంలో గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో కావలి ఎంఎల్‌ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించారు. మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎం. పి.మాగుంట శ్రీనివాసులు రెడ్డి,రాజ్య సభ సభ్యులు బీద మస్తాన్ రావు, పలువురు ఎంఎల్‌ఎలు, అధికారులు పాల్గొన్నారు. కావలి పట్టణం ఏ.ఏ.స్ట్రీట్‌కు చెందిన బిల్లా నరసింహారావు - బాల కోటమ్మ దంపతుల కుమారుడు నవీన్ వివాహం టిటిడి కళ్యాణ మండపంలో గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌ఎ పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించారు. దగదర్తి మండలం కట్టుబడిపాలెంకు చెందిన నర్సింగు శ్రీనివాసులు - లక్ష్మీ దంపతుల కుమార్తె దీప్తి వివాహం నెల్లూరులో జరిగింది. ఈ కార్యక్రమంలో కావలి ఎంఎల్‌ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరి, దగదర్తి మండల టిడిపి అధ్యక్షులు అల్లం హనుమంతరావు, జలదంకి శ్రీహరి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

హిమశ్రీ కుటుంబానికి న్యాయం చేయాలి : ఎస్‌ఎఫ్‌ఐ

ప్రజాశక్తి-కావలి

నెల్లూరులోని ఆర్.ఎన్.ఆర్. ప్రయివేట్ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతూ, యాజమాన్యం నిర్లక్ష్యానికి, బలై మృతి చెందిన హిమశ్రీ మృతి సంఘటనపై విచారణ జరిపి, యాజమాన్యాన్ని శిక్షించి, విద్యార్థిని కుటుంబానికి తగు న్యాయం చేయాలని కావలి పాలిటెక్నిక్ ఎస్.ఎఫ్.ఐ. విద్యార్థి సంఘం నాయకులు డిమాండ్ చేశారు. హిమశ్రీ కుటుంబానికి న్యాయం చేయాలని నెల్లూరు లో ధర్నా చేస్తున్న ఎస్.ఎఫ్.ఐ.- డి.వై.ఎఫ్.ఐ. నాయకులపై లాఠీఛార్జి చేయడాన్ని వారు ఖండించారు. ఈ మధ్య కాలంలో నెల్లూరులో అనేక ఘటనలు ఇటువంటివి జరిగాయాని, వాటిపై విచారణ జరిపి, న్యాయం చేయాలని అడిగిన ఎస్.ఎఫ్.ఐ. - డి.వై.ఎఫ్.ఐ. నాయకులపై అక్రమ కేసులు బనాయించి, లాఠీఛార్జి చేయడం ఎంతవరకు సబబు అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇప్పటికైనా ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని, ఎస్.ఎఫ్.ఐ. కమిటీ సభ్యులు మణికుమార్, రాకేష్, దినేష్, జ్యోత్స్న, మేఘశ్రీ, జ్యోతి, ప్రియాంక, భార్గవరామ్, శ్రీనాథ్, విద్యార్థులు డిమాండ్ చేశారు.




ర్యాలీ నిర్వహిస్తున్న ర్యాలీ

విద్యార్థుల ర్యాలీ

ప్రజాశక్తి-కావలి

స్థానిక పాతఊరు పురపాలక సంఘం ఉన్నత పాఠశాలకు చెందిన ఎన్‌సిసి కేడేట్స్ గురువారం కావలి పురవీధులలో స్వాతంత్ర్య సమరయోధులకు జోహార్ అంటూ పలు నినాదాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ ముగింపు సభలో పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు సుజాత కేడెడ్స్‌ను ఉద్దేశించి ప్రసంగిస్తూ, మీరు నిర్వహించిన ఈ ర్యాలీ వల్ల పట్టణ ప్రజలలో దేశంపై అవగాహన, చైతన్యం, దేశ దేశభక్తి పెంపొందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్‌సిసి అధికారి మస్తాన్‌వలీ మాట్లాడుతూ దేశ ప్రజలలో జాతీయ భావాలను మరింత పెంపొందించడం, భద్రతా బలగాల శౌర్యాన్ని దేశ ప్రజలకు తెలియజేయడం ఈ ర్యాలీ ముఖ్య ఉద్దేశమని తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు దయా లత, శ్రీదేవి, లక్ష్మీ పావన, రోహిణి, ఎన్‌సిసి కేడేట్స్ పాల్గొన్నారు.



ఎంఇఒ బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి-వరికుంటపాడు

వరికుంటపాడు మండల విద్యాశాఖ అధికారి (ఎంఇఒ-1)గా గుత్తి కొండయ్య గురువారం అదనపు బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఉదయగిరి ప్రభుత్వ హైస్కూల్లో సోషల్ స్కూల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తించిన ఆయనను ఈ పదవికి నియమించారు. బాధ్యతల స్వీకరణ సందర్భంగా ఎఇఒ-2 సి.హెచ్. రమణయ్య, ఎంఆర్‌సిలు, సిఆర్‌ఎంలు శాలువా కప్పి సన్మానించి, పూలమాలతో స్వాగతం పలికారు.



ఆర్థికసాయం అందజేత

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

మండలంలోని గుడిపాడు పంచాయతీకి సంబంధించిన ఓ నిరుపేద కుటుంబానికి సంబంధించిన షేక్.మునీర్ భాషా (24) హాస్పిటల్‌లో చనిపోతే హాస్పిటల్ యాజమాన్యానికి చెల్లించవలసిన రూ.4.20 లక్షల బిల్లు కట్టలేని పరిస్థితిలో దళిత గిరిజనుల సంఘాల జెఎసి నాయకురాలు ఐనచల్ల. మాధవి (రాష్ట్ర JAC మహిళా అధ్యక్షులు), షేక్.రఫీ జిల్లా అధ్యక్షులు వెళ్లి, మృతదేహాన్ని హాస్పిటల్ సిబ్బందితో మాట్లాడి, వారి కుటుంబానికి అప్పగించారు. అలాగే గురువారం రోజు వారి స్వగ్రామానికి వెళ్లి, జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు, జిల్లా అధ్యక్షులు కలిసి వారి కుటుంబాన్ని కలిసి, ఆర్థిక సహాయం చేసి, ఆ కుటుంబానికి ఆదుకున్నారు.



రోడ్డుకిరువైపులా ఉన్న చెత్తాచెదారం

దుర్వాసనతో ప్రజల ఇక్కట్లు..

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు బజార్ నుండి ఇబ్రహీంపేట చిన్న బజారు వచ్చే మెయిన్ రోడ్డుకు ఇరువైపులా పంచాయితీ సిబ్బంది ఇళ్లల్లో సేకరించిన చెత్త, కోళ్ళు, చేపల వ్యర్థాలను ఇష్టానుసారంగా రోడ్డుకి ఇరువైపుల వేస్తున్నారని ప్రజలు తెలిపారు. తిప్పనుండి బోగోలు బజారుకు వెళ్లడానికి మెయిన్ రోడ్డు కావడంతో వాహనదారులు, పాదచర్లకు చాలా ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. సంబంధిత బోగోలు పంచాయతీ, విశ్వనాథరావుపేట పంచాయతీ అధికారులు వెంటనే స్పందించి రోడ్డుకి ఇరువైపులా చెత్తను వేయకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు. అసలే వర్షాకాలం కావడంతో దుర్వాసనతో పాటు దోమల వ్యాప్తి చెంది డెంగ్యూ మలేరియా, ఫైలేరియా, వంటి ప్రమాదకరమైన జ్వరాలు బారిన పడకుండా ప్రజలను కాపాడాలని కోరుతున్నారు.



అధ్వానంగా సోమశిల రోడ్డు..

ప్రజాశక్తి-అనంతసాగరం

సోమశిల – అనంతసాగరం ఆర్ అండ్ బి రహదారి గుంతలమయమై రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తుంది. ఈ మార్గంలో వాహనదారులు నిత్యం ఇబ్బందులు పడుతున్నారు. జిల్లాకు జీవనాడి ప్రజల దాహార్తి రైతులకు సాగునీరు అందించే సోమశిల జలాశయం మండలంలో ఉంది. ఈ జలాశయం పర్యాటక కేంద్రంగా కూడా విరాజిల్లుతున్నది. నిత్యం ఈ జలాశయానికి వెళ్లే మార్గం వాహనదారులతో రద్దీగా ఉంటుంది. దూర ప్రాంతాల నుంచి సైతం జలాశయం చూసేందుకు యాత్రికులు వస్తుంటారు. ప్రతినిత్యం ఆత్మకూరు నుంచి సోమశిల జలాశయం వరకు ఆర్‌టిసి సర్వీసులు నడుపుతున్నారు. నిత్యం వేలాది వాహనాలు ఈ మార్గంలో రాకపోకలు సాగిస్తున్నాయి. ఎంతో ప్రాధాన్యత కలిగిన ఈ రహదారిని కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాది గడుస్తున్న మరమ్మతుల సైతం నోచుకోలేదని ఆ ప్రాంత ప్రజలు చెప్పారు. ఎన్నికల అనంతరం అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం మూడు నెలల్లో రోడ్డుపై గుంతలు లేకుండా చేస్తామని రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూస్తామని ప్రకటించిన విషయం విధితమే. అయితే ఎంతో ప్రాధాన్యత కలిగిన ఈ ఆర్ అండ్ బి రహదారిని పట్టించుకున్న దాఖలాలు లేవు. దాంతో నిత్యం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ నియోజకవర్గంలో ఎంతో ప్రాముఖ్యత కలిగిన సోమశిల రోడ్డును మరమ్మతులు చేయకపోవడం బాధాకరమని ఆ ప్రాంత ప్రజలు తెలుపుతున్నారు. నియోజకవర్గంలోనే చేజర్ల, ఎఎస్‌పేట, మర్రిపాడు, సంగం తదితర మండలాల్లో అనేక రోడ్లకు మరమ్మతులు చేశారు. అయితే ఎంతో ప్రాముఖ్యత కలిగిన సోమశిల రోడ్డును విస్మరించడం అన్యాయమని ఈ ప్రాంత ప్రజలు అంటున్నారు. మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి స్పందించి ఎంతో ప్రాముఖ్యత కలిగిన ఈ రహదారి మరమ్మతులను వెంటనే పూర్తి చేయించి ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు.

చలో కరేడు విజయవంతానికి పిలుపు

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

18వ తేదీన జరిగే చలో కరేడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రైతు సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఎఎస్‌పేటలో ఆత్మకూరు డివిజనల్ ఏరియా కమిటీ సమావేశాన్ని కమిటీ సభ్యుడు సయ్యద్ అస్లాం ఆధ్వర్యంలో గురువారం కార్యదర్శి పోలిపోగు వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో గౌరవ అతిథులుగా పాల్గొన్న రాష్ట్ర కౌలు రైతు సంఘం నాయకులు గంట. లక్ష్మీపతి మాట్లాడుతూ ఇండోసోల్ కంపెనీ కందుకూరులోని ఉలవపాడు దగ్గర కరేడు గ్రామంలో వెయ్యి ఎకరాల మూడు పంటలు పండే పంట పొలాలను ప్రభుత్వం యథేచ్ఛగా ఎలాంటి పంచాయతీ తీర్మానం లేకుండా, ఇండోసోల్ కంపెనీకి దత్తత ఇవ్వ చూపడానికి ప్రయత్నిస్తుందన్నారు. దానికి ఎదురుతిరిగిన రైతుల మీద అక్రమ కేసులు బనాయించి, ఇటీవల ఎర్రచందనం దొంగిలించారంటూ తప్పుడు కేసులు అనేకం పెట్టడం చాలా విడ్డూరంగా ఉందని వ్యాఖ్యానించారు. అక్కడ ఉద్యమకారులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. నిరుపేదలకు ధనాన్ని ఎరగా చూపించి వారి మధ్య విభేదాలు సృష్టిస్తున్నారు. ఇతర ఏరియా నుంచి ప్రజాసంఘాల నాయకులు ఆ ప్రదేశానికి వెళితే అక్రమ అరెస్టులు సైతం చేస్తున్నారు. దానిని నిరసిస్తూ



మాట్లాడుతున్న రైతు సంఘాల నాయకులు

18వ తేదీన రైతుసంఘం, కౌలు రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాలు, సిఐటియు ఆధ్వర్యంలో చలో కరేడు కార్యక్రమాన్ని చేయడానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ఎఎస్‌పేట మండలం నుంచి సిఐటియు నాయకులు, రైతులు, కార్మికులు పాల్గొనాల్సిందిగా పత్రికాముఖంగా తెలియజేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఎం.శ్రీనివాసులు, నిస్సార్ అహ్మద్, పి.చిన్నయ్య, పి.పెంచలయ్య, టి.రాము, తదితరులు పాల్గొన్నారు.

డిసిపల్లిలో పొగాకు బేళ్లు కొనుగోలు

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని డిసిపల్లి పొగాకు వేలం కేంద్రానికి రైతులు 497బేళ్లను వేలానికి తీసుకురాగా వీటిలో 234బేళ్లను పలు కంపెనీ ప్రతినిధులు కొనుగోలు చేశారని వేలం నిర్వహణాధికారి రాజశేఖర్ తెలిపారు. వివిధ కారణాలతో 256బేళ్లను తిరస్కరించారన్నారు. వాటిలో ఎన్‌ఎస్ 124, ఎన్ బి 130, ఆర్‌ఆర్ 02 ఉన్నాయన్నారు. అధిక బరువుతో ఉన్న 07బేళ్లను వేలానికి అనుమతించలేదన్నారు. కిలో పొగాకు గరిష్ట ధర రూ.280కాగా కనిష్ఠ ధర రూ.140, సగటు ధర రూ.201.38. ఈ వేలంలో 9మంది కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నట్లు తెలియజేశారు.



సచివాలయాలలో సిబ్బంది డుమ్మా..

– అందుబాటులో లేని సిబ్బందితో ప్రజలు ఇబ్బందులు

ప్రజాశక్తి-సీతారాంపురం

ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాల్సిన గ్రామ సచివాలయ సిబ్బంది విధులకు తరచూ డుమ్మా కొడుతున్నారు. గ్రామ సచివాలయ సిబ్బందిపై అధికార పర్యవేక్షణ పూర్తిగా కొరవడంతో ఇక్కడ పనిచేసే సిబ్బందికి అడ్డూఅదుపు లేకుండా పోయింది. మండల వ్యాప్తంగా 9గ్రామ సచివాలయాలు ఉన్నాయి. అయితే గ్రామ సచివాలయాలకు విధులకు హాజరు కావాల్సిన గ్రామ సచివాలయ కార్యదర్శులు డుమ్మా కొట్టడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారు. ప్రజలు అందుబాటులో ఉండవలసిన వీరే విధులకు డుమ్మా కొట్టడంతో ప్రజలు తమ పని మీద వచ్చి కూడా తిరిగి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆయా గ్రామస్తులు వాపోతున్నారు. గ్రామ సచివాలయంలో పనిచేసే సిబ్బంది సమయపాలన పాటించకుండా విధులకు డుమ్మా కొడుతున్నారు కొన్ని గ్రామాలలో టైంకు హాజరుకాని సిబ్బందిపై ఇప్పటికైనా సంబంధిత అధికారులు డుమ్మా కొడుతున్న అధికారులపై పరివేక్షణ చేసి వారిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం వచ్చిన అధికారులు ఆయా గ్రామాలలో విధులు నిర్వహించడంలో అలసత్యం తాము అనుకున్న గ్రామ పంచాయతీలోకి వెళ్లాలని కోరుకుంటున్నారని సమాచారం. ఈ విషయంపై స్థానిక ఎంపిడిఒను వివరణ కోరగా.. కొన్ని సచివాలయాలలో అధికారులు దుమ్మా కొడుతున్నది వాస్తవమేనని గత రెండు రోజులు క్రితం దేవరాజు సూరాయ పల్లె, బసినేనిపల్లి, గ్రామ సచివాలయ కార్యదర్శులకు మెమో జారీ చేశామని తెలిపారు. మిగిలిన గ్రామ సచివాలయంలో కూడా పర్యవేక్షించి తగు చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు.



బాధ్యతలు స్వీకరిస్తున్న దృశ్యం


పిఎసిఎస్‌లో బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి వరికుంటపాడు

మండల కేంద్రమైన వరికుంటపాడు వ్యవసాయ సహకార సంఘ చైర్మన్‌గా గుర్రం గోపి, డైరెక్టర్లుగా మానం కొండలరావు మేడిద వెంకటేశ్వర్లు గురువారం బాధ్యతలు చేపట్టారు. వారిని టిడిపి మండల అధ్యక్షులు చంద్ర మధుసూదన్ రావు, టిడిపి నాయకులు సాలవుతావ్ సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా చంద్ర మధుసూదన్ రావు మాట్లాడుతూ గుర్రం గోపి వాళ్ళ తండ్రి హయాం నుంచి తెలుగుదేశం పార్టీలోనే ఉంటూ జడదేవి గ్రామంలో టిడిపి బలోపేతానికి కృషి చేశారన్నారు. అందుకు ఎంఎల్ఎ కాకర్ల సురేష్ అతనికి ఈ పదవి బాధ్యతలను ఇవ్వటం జరిగిందన్నారు. అంతేకాకుండా పార్టీలో కష్టపడిన వారికి సముచిత స్థానం ప్రతి ఒక్కరికీ ఉంటుందన్నారు. తమపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించినందుకు ఎంఎల్ఎ కాకర్ల సురేష్, చంద్ర మధుసూదన్ రావుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ వెంకయ్య, తెలుగు యువత అధ్యక్షులు లక్ష్మీనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ యాదవ్, జెడ్‌పిటిసి నాగేంద్ర, వైస్ ఎంపిపి మధు, టిడిపి నాయకులు మూలే వీరారెడ్డి, నాదెళ్ల రాజా, పొద మాధవ, లాబాన్, నూనె ప్రసాద్, వెంగయ్య, జనసేన మండల అధ్యక్షులు నాయబ్ రసూల్, శివరామయ్య, పుల్లయ్య, దమ్ము పెద్దన్న, వై.వెంకటేశ్వర రెడ్డి, మాలకొండ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బుచ్చి రాంప్రసాద్ ఎంపికపై హర్షం

ప్రజాశక్తి-కావలి



బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్‌గా బుచ్చి రాంప్రసాద్ నియామకపై కావలి పట్టణ టిడిపి నాయకులు, బ్రాహ్మణ మహా సంఘం వైస్ ప్రెసిడెంట్ గంగు వెంకట చంద్రశేఖర్ అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ బ్రాహ్మణ సమాజానికి ఈ ఉన్నత పదవిని కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, మంత్రి నారా లోకేష్‌కు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు. బ్రాహ్మణ కుటుంబాల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక పథకాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని గంగు వెంకట చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. అంతేకాకుండా, బ్రాహ్మణులకు ఆర్థికంగా అండగా నిలవడానికి జిల్లా కో–ఆపరేటివ్ సొసైటీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బ్రాహ్మణ బ్యాంకులు జిల్లాల వారీగా అందుబాటులో ఉన్నాయని, వాటిని కూడా ఉపయోగించుకోవాలని ఆయన సూచించారు. బ్రాహ్మణ సమాజం ఆర్థికంగా, సామాజికంగా ఎదగడానికి ఈ పథకాలు, బ్యాంకులు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు.

టంగుటూరి ప్రకాశం పంతులు విగ్రహం ఏర్పాటుకు వినతి..

కావలి పట్టణంలో మొట్టమొదటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు టంగుటూరి ప్రకాశం పంతులు విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని బ్రాహ్మణ పెద్దలందరూ ఏకాభిప్రాయానికి వచ్చారు. ఈ విష యమై స్థానిక కావలి ఎంఎల్ఎ కావ్య కృష్ణారెడ్డిని కలిసి వచ్చే వారంలో వినతిపత్రాన్ని అందజేయాలని నిర్ణయించుకున్నారు. పట్టణంలో ప్రకాశం పంతులు విగ్రహం ఏర్పాటు చేయడం ద్వారా ఆయన సేవలను భావితరాలకు చాటి చెప్పవచ్చని వారు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి బ్రాహ్మణ సంఘం సభ్యులు అందరూ సహకరించాలని కోరారు.



కార్మికులకు దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి-ఉదయగిరి

స్థానిక స్త్రీశక్తి భవనంలో దుత్తలూరు సీడ్స్ స్వచ్ఛంద సంస్థ పంచాయతీ పారిశుధ్య కార్మికులకు వితరణ చేసిన యూనిఫారం దుస్తులను గురువారం ఎంపిడిఒ అప్పాజీ, డిప్యూటీ ఎంపిడిఒ కరీముల్లాలు పంచాయతీ కార్యదర్శులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొలివిడతగా మేజర్ పంచాయతీ అయిన ఉదయగిరి పారిశుధ్య కార్మికులకు ఈ దుస్తులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. త్వరలో మండలంలోని అన్ని పంచాయతీలకు దుస్తులు అందజేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో సీడ్స్ సంస్థ ప్రతి నిధి సతీష్ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విధానాలతో రైతులకు నష్టం

- 18న చలో కరేడును విజయవంతం చేయాలని పిలుపు
- సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కటారి అజయ్



మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కటారి అజయ్‌కుమార్

ప్రజాశక్తి-ఉదయగిరి

ప్రజలు, రైతుల పొట్టకొట్టడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కటారి అజయ్ కుమార్ పేర్కొన్నారు. గురువారం స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో కార్యకర్తలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో పరిశ్రమల పేరుతో బలవంతపు భూసేకరణ చేయడం దారుణమన్నారు. జిల్లాలోని కరేడులో ఇండోసోల్ కంపెనీకి 8వేల ఎకరాల భూమిని సేకరించేందుకు యత్నించడం సిగ్గు చేటన్నారు. ఏడాదికి మూడు కార్ల వరి పండించడంతోపాటు పండ్లతోటల సాగులో దేశానికి ఆదర్శంగా ఉందన్నారు. తమ భూములు ఇవ్వమని ఒకటిన్నర మాసంగా ప్రజలు పోరాడుతున్నా ప్రభుత్వంలో చలనం లేదన్నారు. లింగసముద్రం మాలకొండస్వామి ఆలయం చుట్టూరా ఉన్న నాలుగు గ్రామ పరిసర ప్రాంత భూముల్లో 19 చదరపు కిలోమీటర్ల మేర ఇనుప ఖనిజం ఉందన్నారు. గత ప్రభుత్వం వాటిని తవ్వుకునేందుకు జిందాల్ కంపెనీకి అనుమతులు ఇస్తూ జీవో జారీ చేయగా ప్రస్తుత ప్రభుత్వం దానిని అమలు చేస్తుందన్నారు. వరికుంటపాడు పంచాయతీ జంగురెడ్డిపల్లి మైనింగ్ అనుమతులు రద్దు చేయాలని ఆందోళన చేస్తున్నా ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదన్నారు. ప్రజలు, రైతులు, రైతు కూలీల పొట్ట కొట్టేందుకు ఈ ప్రభుత్వం పని చేస్తున్నట్లుందన్నారు. దుర్మార్గపు ఆలోచనలతో పాలన సాగిస్తున్న ఈ ప్రభుత్వంపై ప్రతిఒక్కరు వత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కరేడులో భూ సేకరణను నిరసిస్తూ రాష్ట్రంలోని అన్ని రైతు సంఘాలతో కలిసి ఈనెల 18న చలో కరేడు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు కాకు వెంకటయ్య, కోడె రమణయ్య, పరుద్దీన్ బాషా, కామాక్షమ్మ, పందిళ్ల వెంకటేశ్వర్లు, నాయబ్ తదితరులు పాల్గొన్నారు.



టిడిపి నేతల సంబరాలు

ప్రజాశక్తి-ఉదయగిరి

పులివెందుల నియోజకవర్గంలో జరిగిన జెడ్‌పిటిసి ఉప ఎన్నికల్లో ప్రజాస్వామ్యం గెలిచిందని టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి పొన్నెబోయిన చెంచలబాబుయాదవ్ పేర్కొన్నారు. కడప జిల్లా పులివెందుల, ఒంటిమిట్ట జెడ్‌పి స్థానాలకు జరిగిన ఉప ఎన్నికల్లో టిడిపి అఖండ విజయం సాధించడంతో గురువారం ఉదయగిరి పంచాయతీ బస్టాండ్ సెంటర్లో టిడిపి నాయకులు బాణసంచా పేల్చి మిఠాయిలు పంచి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివెందుల, ఒంటిమిట్ట జెడ్‌పిటిసి ఎన్నికల్లో వైసిపికి ధరావత్తు కూడా దక్కలేదన్నారు. జగన్ ఆరాచకాలకు అక్కడి ప్రజలు విసిగివేజారిపోయి స్వచ్ఛందంగా తరలివచ్చి ఓటు ద్వారా బుద్ధి చెప్పారన్నారు. కార్యక్రమంలో టీడీపీకన్వీనర్ బయ్యన్న, బొజ్జ నరసింహులు, రియాజ్, సందని, నల్లిపొగు రాజ, నల్లిపొగు నరసింహ, గడ్డం వెంకటేశ్వర్లు, శ్రీకుర్తి రవీంద్రబాబు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి

ప్రజాశక్తి-సీతారామపురం

మోడల్ స్కూల్ అభివృద్ధికి నిధులు మంజూరు చేసి పాఠశాలలో వసతులు మెరుగుపరచాలని ఎంపిడిఒ ఎం.ప్రసాద్ రావును ప్రిన్సిపల్ సమీరారెడ్డి కోరారు. గురువారం మోడల్ స్కూల్‌లో పర్యటించిన ఎంపీడీవో ప్రసాద్ రావు కు పాఠశాలలోని సమస్యలను వివరించారు. ముఖ్యంగా ఆదర్శ పాఠశాలలో మంచినీటి సమస్య, మరుగుదొడ్ల సమస్య, కిటికీలు, తలుపులు, క్రీడా మైదానం, విద్యుత్ సమస్య, హాస్టల్లో మౌలిక వసతులు సరిగా లేవని ,ప్రత్యేక నిధులతో ఆదర్శ పాఠశాల అభివృద్ధికి ఎంపీడీవో సహకరించాలని కోరారు. అనంతరం ఎంపీడీవో ప్రసాద్ రావు ఆదర్శ పాఠశాల సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. పాఠశాలలోని సమస్యలన్నీ ప్రిన్సిపల్ సమీరారెడ్డి ద్వారా తెలుసుకున్నానని తెలిపారు. ఉన్నతాధికారులకు విషయాలను తెలియచేసి వెంటనే సంబంధిత ఏ ఈ ద్వారా ప్రతి పనికి ఎస్టిమేషన్ వేయిస్తానని తెలిపారు. త్వరలోనే ఆదర్శ పాఠశాలకు మెరుగైన వసతులు వచ్చే విధంగా తనవంతు తాను కృషి చేస్తానని తెలిపారు. అనంతరం మండల తెలుగు యువత అధ్యక్షులు పసుపులేటి వికాస్ బాబు మాట్లాడుతూ మండలంలో ఆదర్శ పాఠశాల పెద్ద పాఠశాల అని ,ఈ పాఠశాలలో మెరుగైన వసతులు, అన్ని రకాల ల్యాబ్ పరికరాలు, అన్ని అందేలా కృషి చేస్తానని, ముఖ్యంగా బాలికల వసతి గృహం ఉండడంతో మారుమూల ప్రాంతాల నుంచి ఇక్కడికి వస్తూ ఉంటారని ,వీరికి అన్ని రకాల వసతులు అందేలా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ దృష్టికి తీసుకొని పోతానని తెలిపారు.బాలికల వసతి గృహం ఇరువైపులా విద్యుత్ లైట్లు వెంటనే అందుబాటులో తెచ్చేలా చూస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు యువత నాయకులు పసుపులేటి విక్కీ, రఘు రామ్ తదితరులు పాల్గొన్నారు.


ఎంపిడిఒతో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ సమీరారెడ్డి

అందని 'ఉపాధి' కూలి..

- ఆరు వారాలుగా శ్రామికులకు అవస్థలు
- భారంగా మారిన కుటుంబ పోషణ
- బిల్లులు చెల్లించాలని వేడుకోలు

ప్రజాశక్తి-సీతారామపురం

వారంతా రెక్కాడితే గానీ డొక్కాడని నిరుపేదలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన ఉపాధి హామీ పథకం పనులకు వెళ్లి కుటుంబాలను పోషించుకుంటున్నారు కానీ ఆరు వారాలుగా చేసిన పనులకు కూలి డబ్బులు ఇవ్వడంలో జాప్యం జరగడంతో శ్రామికులు ఆందోళన చెందుతున్నారు. కుటుంబ పోషణ భారమై అప్పులు చేస్తూ అవస్థలు పడుతున్నారు. కూలీ డబ్బులు చెల్లించి తమ ఆకలి తీర్చండి అంటూ వేడుకుంటున్నారు. మండలంలో ఉపాధి పనులకు వెళ్లే శ్రామికుడు దుస్థితి ఇది.

మండలంలోని 14 పంచాయతీలలో సుమారు 10వేల జాబ్ కార్డులు ఉన్నాయి. ప్రతిరోజు సుమారు 5వేల నుంచి 6వేలమంది కూలీలు పనులకు వెళుతున్నారు. వీరికి 6వారాలుగా సంబంధించిన కూలి నగదు వారి బ్యాంకు ఖాతాలలో జమ కాలేదు వ్యవసాయ పనులకు వెళ్లాలనుకుంటే వర్షాలు లేక వ్యవసాయ పనులు ప్రారంభం కాలేదు. చేసిన పనులకు ఉపాధి కూలీ రాకపోవడంతో అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. దాంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలో కొందరికి వంద రోజులు పని దినాలు పూర్తి కావడం మరికొందరికి వర్షాలు పడడంతో పనులు నిలిపివేశారు. దాంతో అటు ఇటు పనులు లేక చేసిన పనులకు నగదు చెల్లించకపోవడంతో శ్రామికులు అవస్థలు పడుతున్నారు. ఈ విషయంపై ఎపిఒను వివరణ కోరగా..



బిల్లులు ఆన్‌లైన్ చేశామని ఉపాధి హామీ పథకం ద్వారా పనులు చేసిన శ్రామికులకు ఆరు వారాలకు సంబంధించి బిల్లును ఆన్‌లైన్ చేశాం త్వరలోనే నిధులు విడుదలవుతాయన్నారు. నిధులు విడుదలైన వెంటనే శ్రామికుల బ్యాంకు ఖాతాలోకి జమవుతాయని తెలిపారు. శ్రామికుల ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు.



రైతులను రాజులుగా చేయడమే లక్ష్యం

ప్రజాశక్తి-సీతారాంపురం

మండలంలోని 14 పంచాయతీలలోని ప్రతి రైతును రాజుగా చేయడమే తన ముందున్న ప్రధానా లక్ష్యం అని మారం రెడ్డి పల్లి సొసైటీ చైర్మన్ సోమనబోయిన రాజశేఖర్ తెలిపారు. గురువారం సొసైటీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన సోమనబోయిన రాజశేఖర్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రైతుల అభివృద్ధి కోసం తాను శక్తివంచను లేకుండా కృషి చేస్తారని తెలిపారు. ప్రధానంగా సకాలంలో రైతులకు ఎరువులు అందుబాటులో ఉండేలా చూస్తానని ,ప్రతి అర్హత కలిగిన రైతుకు సహకార రుణాలు అందేలా చేస్తానని తెలిపారు. సహకార సంఘం అభివృద్ధి పెద్దల సూచనలతో ముందుకు పోతానని తెలిపారు. పురుగు మందులు, ఎరువులు 24 గంటలు అందుబాటులో ఉండేలా జిల్లా సహకార బ్యాంక్ అధికారుల దృష్టికి తీసుకొని పోతారని తెలిపారు. సహకార బ్యాంక్ అనుసంధానంగా పనిచేస్తున్న పెట్రోల్ బంకు సేవలను సైతం మరింత మెరుగుపడేలా చేస్తానని తెలిపారు. రైతులకు అవసరాలను రైతు ముఖాముఖి ద్వారా ప్రతి గ్రామంలో పర్యటించి రైతులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహిస్తానని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందిస్తున్న సబ్సిడీలు, రుణాలు ,రైతు బంధు, కార్యక్రమాలను ముఖ్యంగా రైతులకు వివరిస్తారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న రైతే రాజు అన్న విధానంతో ముందుకు పోతానని తెలిపారు. శాసనసభ్యులు కాకర్ల సురేష్ తనపై నమ్మకంతో ఈ పదవిని అప్పగించారని,అహర్నిశలు రైతులను కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ ఆయన నమ్మకాన్ని నిలబెట్టుకుంటారని తెలిపారు. తెలుగుదేశం పార్టీ అభివృద్ధిలో రైతుల పాత్ర కీలకంగా చేస్తానని తెలిపారు. మండల కన్వీనర్ కప్ప ప్రభాకర్ రాజు, చింతల శీను ,మొత్తం శెట్టి చెన్నకేశవులు, వెంగల్ శెట్టి వెంకటేశ్వర్లు, 14 పంచాయతీల సర్పంచ్లు ఎంపీటీసీలు పార్టీ నాయకులతో ఎప్పటికప్పుడు చర్చించి ముందుకు పోతానని తెలిపారు. కూటమి ధర్మాన్ని కట్టుబడి అందరికీ అభివృద్ధి ఫలాలు అందేలా చూస్తానని తెలిపారు. ఈరోజు తానా పదవి బాధ్యతలు కార్యక్రమాని కి విచ్చేసిన ప్రతి ఒక్కరికి ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. ఎప్పుడు కార్యాలయంలో అందుబాటులో ఉంటానని రైతులు ఎప్పుడైనా కలవొచ్చని తెలిపారు.

గడువు పొడిగింపు

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని కృష్ణాపురం జవహర్ నవోదయ విద్యాలయంలో 10వ తరగతి మెరిట్ ద్వారా 11వ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవడానికి ప్రత్యేక డ్రైవ్ చివరి తేదీని పొడిగించినట్లు ప్రిన్సిపాల్ పేతనసామి పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకొనుటకు ఆగస్టు 20వ తేదీ వరకు పొడిగించారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాల కోసం ఫోన్ 9346022106, 9440094090 నెంబర్లను సంప్రదించాలన్నారు.



ర్యాలీనిప్రారంభిస్తున్న దృశ్యం

హర్ ఘర్ తిరంగ ర్యాలీ

ప్రజాశక్తి -నెల్లూరు : సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (పి ఎం పి అసోసియేషన్ ఆఫ్ ఇండియా) సంయుక్త ఆధ్వర్యంలో గురువారం, వేదాయపాలెంలోని సుస్మిత నర్సింగ్ కాలేజీ నందు లిహర్ ఘర్ తిరంగ్‌లి పై ర్యాలీ, అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ ర్యాలీని జిజిహెచ్ సివిల్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బద్దెపూడి సురేంద్ర జండాఊపి ప్రారంభించి మాట్లాడారు. హర్ ఘర్ తిరంగ ర్యాలీ ఆవశ్యకతను వివరించారు.

'మెడికవర్'లో హెల్త్ ప్యాకేజీ

ప్రజాశక్తి -నెల్లూరు : స్వాతంత్ర్యక దినోత్సవాన్ని పురస్కరించుకుని, మెడికవర్ హాస్పిటల్స్ ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం ఒక ప్రత్యేక హెల్త్ చెకప్ ప్యాకేజీని అందిస్తోంది. 'వందే మాతరం హెల్త్ చెకప్ ప్యాకేజీ' పేరుతో అందుబాటులోకి వచ్చిన ఈ ప్యాకేజీ ద్వారా ప్రజలు తమ ఆరోగ్యాన్ని తక్కువ ఖర్చుతో సమగ్రంగా పరీక్షించుకునే అవకాశం కల్పిస్తోంది.కేవలం రూ. 1947 ఈ ప్యాకేజీ ద్వారా వైద్యసేవలు పొందొచ్చని తెలిపారు. పూర్తి వివరాలకు 04068334455 నంబరుకు సంప్రదించవచ్చని తెలిపారు.

వాహన రాకపోకలు నిలిపివేత

ప్రజాశక్తి నెల్లూరు కార్పొరేషన్ : నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని స్థానిక రామలింగాపురం అండర్ బ్రిడ్జి రహదారి నిర్మాణ పనుల నిమిత్తం 45 రోజులపాటు ఆ మార్గాన్ని మూసివేస్తున్నారని, ప్రజలంతా ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ప్రయాణాలు సాగించి అభివద్ధి పనులకు సహకరించాలని కార్పొరేషన్ సూపరింటెండెంట్ ఇంజనీర్ రామ్మోహన్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. రూ. 59 లక్షలతో నూతనంగా సిసి రోడ్డు నిర్మాణాన్ని చేపడుతున్నారన్నారు. శుక్రవారం నాటి నుంచి ప్రారం భిం చనున్న నిర్మాణ పనులను సెప్టెంబర్ నెల ఆఖరికి పూర్తవుతాయని తెలిపారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం..!

ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు



మాట్లాడుతున్న ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు

ప్రజాశక్తి-కందుకూరు

కూటమి ప్రభుత్వంలో రైతుల సంక్షేమమే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు లక్ష్యమని ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. కందుకూరు పట్టణంలో బుధవారం సాయంత్రం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి మార్కెట్ యార్డ్ వరకు జరిగిన అన్నదాత సుఖీభవ ట్రాక్టర్లు ర్యాలీలో ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ముందుగా టిడిపి కార్యాలయం వద్ద నుంచి ఎద్దుల బండి పై ఎంఎల్ఎ అక్కడికి నియోజకవర్గ నలుమూలల నుంచి విచ్చేసిన రైతులతో కలిసి ట్రాక్టర్లతో ర్యాలీలో పాల్గొన్నారు. ఈ ర్యాలీ పామూరు రోడ్ జంక్షన్, ఎన్టీఆర్ బొమ్మ అంకమ్మ తల్లి గుడి మీదగా మార్కెట్ యార్డ్ వరకు కొనసాగింది. ముందుగా ర్యాలీలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు విగ్రహానికి పార్టీ నాయకులు రైతులతో కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద నుంచి ఎంఎల్ఎ స్వయంగా ట్రాక్టర్ నడుపుతూ రైతులను ఉత్సాహపరిచారు. ర్యాలీ అనంతరం మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన సభలో ముందుగా ఇటీవల చనిపోయిన నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షుడు నాదెళ్ల వెంకట సుబ్బారావు, కందుకూరు మండల రైతు అధ్యక్షులు గోగినేని శివరామయ్యకి పార్టీ నాయకులతో కలిసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతు సంక్షేమ కూటమి ప్రభుత్వ ఆశయమని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల్లో ఒక్కొక్కటిగా ప్రజలకు అందిస్తున్న సందర్భంలో రైతులకు మొదటి విడతలో అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ఒక్కొక్క రైతు కథలు 7000 రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, లింగసముద్రం మండల పార్టీ అధ్యక్షులు పూరిమెట్ల గురునాథం, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు బుస్సారెడ్డి కష్ణారెడ్డి గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, బిజెపి పార్టీ నాయకులు ఘట్టమనేని హరిబాబు, జనసేన పార్టీ నాయకులు గోకరాజు మదన్, కొణిదెల శీను, మండల రైతు అధ్యక్షులు మద్దెల రామారావు, గుత్తా మాలకొండయ్య పార్టీ నాయకులు నార్నే రోశయ్య, చదలవాడ కొండయ్య, నాదెళ్ల వెంకట రమణయ్య, చిలకపాటి మధు బాబు, షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్, కూనం నరేంద్ర, గొంది నర్సింగరావు రావుల రవి, రాయ పాటి శ్రీనివాసరావు, రెబ్బవరపు మాల్యాద్రి, బద్దిపూడి శికామణి నియోజకవర్గంలోని అన్ని గ్రామ పార్టీ అధ్యక్షులు వార్డు అధ్యక్షులు రైతులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



ట్రాక్టర్ నడుపుతున్న ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు

ఆక్రమణలు తొలగింపు



ప్రజాశక్తి -నెల్లూరు కార్పొరేషన్ : నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో రోడ్లను ఆక్రమిస్తూ నిర్మిస్తున్న కట్టడాలకు నోటీసులను జారీ చేసి వాటిని తొలగించాలని కమిషనర్ వై.ఓ నందన్ టౌన్ ప్లానింగ్ అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులను ఆదేశించారు. పారిశుధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా కమిషనర్ స్థానిక మద్రాసు బస్టాండ్ కూడలి నుంచి కలెక్టరేట్ కార్యాలయం వరకు ఆచారి వీధి పరిసర ప్రాంతాలలో పర్యటించారు. ఆచారి వీధి రోడ్డును ఆక్రమిస్తూ ఇరుపక్కల ఉన్న ఆక్రమణలను, వ్యాపారాలను కమిషనర్ గమనించి, సంబంధిత వార్డు సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు నోటీసులు జారీ చేసి వెంటనే ఆక్రమణలు తొలగించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రోడ్డు మార్జిన్ ప్రతి ఒక్కరు గుర్తించేలా మార్కింగ్ చేయాలని కమిషనర్ ఆదేశించారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ ఆనంద్, జెసి కార్తీక్ తదితరులు

సమర్థవంతంగా సాగునీటి వ్యవస్థ నిర్వహణ

ప్రజాశక్తి -నెల్లూరు

జిల్లాలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా సాగునీటి వ్యవస్థను సమర్థవంతంగా నిర్వహించేందుకు కలెక్టర్, ఇంజనీరింగ్ అధికారులు, సాగునీటి సలహామండళ్ల సభ్యులు సమష్టిగా పనిచేయాలని సిఎం నారా చంద్రబాబునాయుడు పిలుపునిచ్చారు. గురువారం సాయంత్రం అమరావతి సచివాలయం నుంచి సీఎం వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ కాన్ఫరెన్సుకు కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ వీసీ హాలు నుంచి కలెక్టర్ ఆనంద్, జాయింట్ కలెక్టర్ కార్తీక్, జిల్లాలోని సాగునీటి సలహామండలి సభ్యులు, ఇంజనీరింగ్ అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబు సాగునీటి వ్యవస్థ సమర్థ నిర్వహణకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు సాగునీటి సలహామండలి సభ్యులకు దిశానిర్దేశం చేశారు.జిల్లాలో సాగునీటి కాలువల్లో పూడికతీత పనులు, చెక్‌డ్యామ్‌లు, చెరువుల మరమ్మతులు వెంటనే చేపట్టాలని ఆదేశించారు. మరమ్మతు పనులను ముందుగానే గుర్తించి పూర్తిచేయాలన్నారు. జలాశయాల వద్ద మెయింటెనెన్స్ పనులను ఎప్పటికప్పుడు పరిశీలించుకుని అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు .సాగునీటి సలహామండలి సభ్యులందరూ సాగునీటి నిర్వహణలో కీలకంగా పనిచేయాలని, రైతులను భాగస్వామ్యం చేసుకుంటూ పనిచేయాలని సూచించారు. సోమశిల, కండలేరు జలాశయాల నుంచి చివరి పంట వరకు సాగునీటిని అందించడం, భవిష్యత్‌లో సాగునీటి ఇబ్బందులు లేకుండా ప్రణాళికాబద్ధంగా భూగర్భజలాలను పెంచడంపై ప్రత్యేకంగా దష్టిసారించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో డిఆర్‌వో హుస్సేన్ సాహెబ్, సోమశిల, పెన్నా, కనుపూరు ప్రాజెక్టు కమిటీల చైర్మన్లు వేలూరు కేశవచౌదరి, జెట్టి రాజగోపాల్‌రెడ్డి, చిన మస్తానయ్య, ఇరిగేషన్, సోమశిల, తెలుగుగంగ ప్రాజెక్టు ఎస్ఈలు దేశ్‌నాయక్, వెంకటరమణారెడ్డి, రాధాకష్ణారెడ్డి, పలువురు ఇంజనీరింగ్ అధికారులు, ప్రాజెక్టు కమిటీల వైస్‌చైర్మన్లు, డిస్ట్రిబ్యూటరీ కమిటీల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి

45వ వార్షికోత్సవ


ఉదయగిరి నియోజకవర్గ ప్రత్యేక అనుబంధం - VIII పేజీలు

Advt Feature

INDIAN INDEPENDENCE DAY

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

శుక్రవారం 15 ఆగస్టు 2025





ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..!

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

పేద ప్రజల గుండె చప్పుడు.. దోపిడీ రహిత సమా నిర్మాణానికి ప్రతి అక్షరం.. ప్రజల పక్షం.. అన్న నినాదంతో నడుస్తున్న ప్రజాశక్తి దినపత్రికలోని ప్రతి అక్షరం ప్రజల పక్షంగానే ఉంటుంది. ప్రస్తుతం మన చేతిలో ఉన్న ప్రజాశక్తి దినపత్రిక 45 ఏళ్ల కిందట పురుడు పోసుకుంది. ప్రజాశక్తి పత్రిక జాతీయోద్యమ కాలం నుంచే వెలవడుతోంది. 1942ల ోకమ్యూనిస్టు పార్టీ అధికార ప్రతికగా మద్రాసులో తొలిసారి ఆవిర్భవించింది. 1945 నుంచి విజయవాడ కేంద్రంగా ప్రజాశక్తి మొదలైంది. జాతీయ ఉద్యమ నాయకులకు ప్రజాశక్తి పత్రిక కరదీపికగా మారడంతో బ్రిటీష్ హయాంలో నిషేధానికి గురైంది. ఈ పత్రిక స్వాతంత్ర్యం వచ్చాక 1948లోనూ నిషేధానికి గురైంది. తెలంగాణా విముక్తి కోసం ప్రజాశక్తి నిర్వహించిన పాత్రపై అప్పటి పాలకులు తట్టుకోలేక నిషేధానికి గురిచేశారు. 1969లో వారపత్రికగా తిరిగి ప్రజాశక్తి పున:ప్రారంభమైంది. ఆ తర్వాత 1981 ఆగస్టు 1 నుంచి దిన పత్రికగా రూపు దిద్దుకొని దాదాపు నాలుగు దశబ్ధాల పాటు శ్రామిక వర్గం, శ్రామిక వర్గానికి పీడిత, తాడితులకు అభివృద్ధి కాములకు, అభ్యుదయ వాదులకు కరదీపికగా ప్రజాశక్తి కొన సాగుతోంది. భూ పోరాటాలైనా, వ్యవసాయ కార్మికుల కూలి పోరా టాలైనా, అన్నదాతల ఆకలి పోరాటాలకైనా, ఉద్యోగ, ఉపాధ్యాయుల హక్కుల కోసం అయినా ప్రజాశక్తి నేనున్నానంటూ వారికి అండగా నిలుస్తోంది. ప్రపంచీకరణ నేపథ్యంలో ప్రజలు, కష్టజీవులు పడే ఇబ్బందులను ఇతర పత్రికల్లో పక్కదోవపట్టించే ప్రయత్నం చేసినా, వాస్తవాలను ప్రతిబింబించేలా ప్రజాశక్తి ముందు వరుసలో నిలుస్తోంది. ఆయా వర్గాల ప్రజల మన్ననలతో ప్రజాశక్తి దినపత్రిక దినదినాభివృద్ధి చెందుతూ 1981లో మొదలైన ఈ పత్రిక రాష్ట్రంలో 8 ఎడిషన్లలో మిగతా పత్రికులకు ధీటుగా పోటీలో నిలబడింది. కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, వృత్తిదారులు, యువజనులు, మహిళలు ఇలా అన్ని వర్గాలకు ప్రత్నామ్నాయ మీడియాగా ప్రజాశక్తి నిలుస్తోంది. గతంలో కేవలం పట్టణ ప్రాంతాలు, జిల్లా ప్రాంతాలకే పరిమితమైన పత్రిక ప్రస్తుతం మారుమూల గ్రామాలకు కూడా వెళ్తోంది. విభజిత జిల్లాలోని 38 మం డలా లకు ప్రజాశక్తి వెళ్తోంది. వ్యాపార ధోరణికి భిన్నంగా ప్రజల్లో ప్రజా స్వామిక చైతన్యాన్ని రగిల్చే పాత్ర పోషిస్తోంది. వార్తల తోపాటు సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ ప్రజాశక్తి ప్రత్యేక పాత్ర పోషిస్తోంది.



ప్రజాశక్తి రాష్ట్ర కార్యాలయం..

పత్రికా రంగం - సుందరయ్య


పుచ్చలపల్లి సుందరయ్య

విజయవాడలో ప్రస్తుతమున్న విశాలాంధ్ర భవన నిర్మాణం జరిగే సందర్భంగా ఆ ప్రాంతానికి 'సుందరయ్య నగర్' అని నామకరణం చేయాలని అప్పటి పార్టీ విజయవాడ నగర కమిటీ నిర్ణయించింది. ఆ నిర్ణయాన్ననుసరించి ఆయన పేరుతో ఒక బోర్డు పెట్టి ఆ సందర్భంగా జరిగిన సభలో నాయకులు ప్రసంగించారు. ఆ వార్తను 'సుందరయ్య నగర్ ప్రారంభోత్సవం' శీర్షికతో విశాలాంధ్రలో ప్రచురించారు. ఆ వార్త పేపరులో పడిన సాయంత్రమే సుంద ˇరయ్య ఎక్కణ్ణుంచో విజయవాడ వచ్చారు. పత్రికలో ఆ వార్త చూసి ఆయనెంతో చికాకు పడ్డారు. తతిమ్మా ఎడిషన్లలో ఆ వార్త ప్రచురించవద్దని ఆయన సంపాదక వర్గాన్ని కోరారు. తర్వాత తన పేరుతో ఏర్పాటు చేసిన బోర్డును కూడా తీసివేయించారు. ఆ విధంగా ఆయన వ్యక్తి ఆరాధనాతత్వాన్ని వ్యతిరేకించి ఆనాడే తన విలక్షణమైన వ్యక్తిత్వాన్ని నిరూపించు కున్నారు. జనశక్తి దినపత్రిక ప్రారంభోత్స వం సందర్భంగా జరిగే సభ అది. హాజరైన జనం 'సుందరయ్య జిందాబాద్' అని నినాదాలు చేస్తుంటే ఆయన వారిని వారించారు. అలాంటి నినాదాలు తనకు నచ్చవనీ, తాను చనిపోయేంతవరకూ కమ్యూనిస్టుగా ఉండి విధి నిర్వహణలో మృతి చెందినప్పుడే అలాంటి పొగడ్తలు కురిపించవచ్చుగానీ.. తాను జీవించి ఉండగా జిందాబాద్ నినాదాలు ఇవ్వొద్దని ఆయన నిర్బంధంగా చెప్పారు. అలాగే తన పేరిట విగ్రహాలను వేయడాన్ని కూడా ఆయన తీవ్రంగా తప్పుపట్టేవారు. విగ్రహాలకు బదులుగా గ్రంథాలయాల వంటివాటిని స్థాపించి ప్రజల్లో చైతన్య, విజ్ఞాన కాంతులను ప్రసరింపచేయాలని కోరేవారు.

సుందరయ్యకు ఓసారి పెద్ద జబ్బు చేసింది. ఆయన మాస్కోకు చికిత్సకు వెళ్లేముందు మద్రాసు ఆసుపత్రిలో ఉంటున్న ఆయనను పరామర్శించి వీడ్కోలు చెప్పేందుకు అప్పటి ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి మద్రాసు వెళ్లారు. మీరు ఆరోగ్యంతో తిరిగి రావాలని తాను ఆంకాంక్షిస్తున్నాననీ, అయితే ఈ సందర్భంగా మీ కోరిక ఏమిటనీ సుందరయ్యను ప్రశ్నించారు. దీనికాయన తనకెలాంటి సదుపాయాలూ సమ కూర్చవద్దనీ, తెలంగాణా పోరాటం లో పాల్గొని ఇంకా జైళ్లలో మగ్గుతున్న కమ్యూనిస్టులను విడుదల చేస్తే సంతోషించగలననీ చెప్పారు. ఈ విషయమై ఎంతోకాలంగా విన్నపాలు పంపినా పట్టించుకోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు.. సుందరయ్య కోరిక మేరకు ఆనాటికి జైళ్లలో ఉన్న తెలంగాణా పోరాట యోధులందరినీ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందని తెలంగాణా వీరుడు నల్లా నరసింహులు తన ఆత్మకథలో రాసుకున్నారు. సుందరయ్య మాస్కోలో చికిత్స పొందుతున్న సందర్భంలో జనశక్తి పత్రికలో.. ఆసుపత్రిలో ఉన్న సుందరయ్యను సోవియట్ కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సుస్లోవ్ వచ్చి పరామర్శించారనే వార్త వచ్చింది. ఈ వార్తను సుందరయ్య మాస్కోలో చూశారు. వెంటనే అప్పటి జనశక్తి సంపాదక బాధ్యతలు చూస్తున్న బొమ్మారెడ్డికి సుందరయ్య మాస్కో నుంచి ఓ ఉత్తరం రాశారు. 'నేనుగానీ, లీలగానీ ఈ వార్తను పంపలేదు. ఇక్కడ డాక్టర్లు తదితరులు నన్ను శ్రద్ధగా చూస్తున్నారనేది వాస్తవమే. కానీ సుస్లోవ్ వచ్చి నన్ను పరామర్శించారన్నది నిజంకాదు. ఆ వార్త మీకెలా వచ్చిందో. అది సున్నితమైన అంశమిది. మన పత్రికలో ఆ పొరబాటును సరిదిద్దండి' అని ఉత్తరంలో రాశారు. సుస్లోవ్ అంతటి గొప్ప నాయకుడు తనను పరామ ర్శించడానికి వచ్చినా.. ఆనాటి రాజకీయ పరిస్థితి దృష్ట్యా నిర్మోహ మాటంగా ఆ వార్తను సరిచేయమనడం సుందరయ్య సున్నిత రాజకీయ దృక్పథానికి చిహ్నం. ఆయన అనారోగ్యంతో ఉన్నా అదే ఉత్తరంలో.. ఇక్కడ కామ్రేడ్స్ పరిస్థితి గురించి సవివరంగా తెలుపాల్సిందిగా రాయడం విశేషం. సుందరయ్య క్రమశిక్షణను ఖచ్చితంగా పాటించే వారు. ఓసారి ప్రజాశక్తిలో పనిచేసేవారిలో అకస్మాత్తుగా నలుగురు సబెడిటర్లు జబ్బు పడ్డారు. ఆ సమయంలో బాధ్యతలు నిర్వహిస్తున్న బొమ్మారెడ్డి వద్దకు సుందరయ్య వచ్చి.. అస్వస్థత చెందిన సబెడిటర్లు తిరిగి పనిలోకి వచ్చేంతవరకూ రచయితలుగా ఉన్న నలుగురిని నేను పంపుతాను. అందుకు నీవు అంగీకారం తెలుపుతావా? అని అనుమతి కోరారు. నిజంగా ఆయన స్థానమేమిటీ, నా స్థానమేమిటీ అన్న విషయాన్ని పరిగణనలోకి తీసుకోకుండా సంపాదక బాధ్యతలు నిర్వహిస్తున్న తన అంగీకారాన్ని కోరడం సుందరయ్య క్రమశిక్షణకూ, నమ్రతకూ ప్రబల నిదర్శనమని బొమ్మారెడ్డి తన స్వీయ గ్రంథం 'జ్ఞాపకాలు–అనుభవాలు'లో పేర్కొన్నారు.

యూరియా వాడకం తగ్గించాలి

వ్యవసాయాధికారి విజయభాస్కర్



ప్రజాశక్తి - ఉదయగిరి

మండల రైతులు అధిక దిగుబడులు సాధించాలంటే పంట విత్తు నుంచి మెలకువలను పాటిస్తూ యూరియాను వాడకం తగ్గిస్తే అధిక దిగుబడులను పొందవచ్చని వ్యవసాయ అధికారి విజయభాస్కర్ తెలిపారు. ఆయన ఇక్కడ మాట్లాడారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ సెప్టెంబర్‌కు ఉంటుం దన్నారు. ఈ సీజన్‌లో అధికంగా రైతులు సజ్జ 50 ఎకరాలు మొక్కజొన్న 50 ఎకరాలు మినుము 50 ఎకరాల లోపు సాగులో ఉదన్నారు. . పసుపు కొండ కింద పల్లెల్లో అధికంగా 100 ఎకరాలు సాగుచేస్తున్నారన్నారు. ఇటీవల కురుస్తున్న కొద్దిపాటి వర్షం పంటలకు ఆశాజనకంగా ఉంటుం దన్నారు. సీజన్‌లో అనుగుణంగా వేసే పంటలకు భూమిని చదును చేసుకునేందుకు రైతులు సిద్ధంగా ఉన్నారని చెప్పారు.

రైతులు పాటించాల్సిన జాగ్రత్తలు

ప్రతి రైతూ అధిక దిగుబడి కోసం పశువుల ఎరువులను వాడాలని వ్యవసాయాధికారి తెలిపారు. రసాయనిక ఎరువులను అవసరం మేరకు రైతులు వాడాలన్నారు. ఈ రసానిక ఎరువులు వల్ల మేలు చేసే పురుగులు చనిపోతాయన్నారు. అధికంగా దిగుబడులు తగ్గి రైతులు అధికంగా నష్టపోతారన్నారు. యూరి యాను రైతులు ఒక్కసారిగా వాడకుండా పంట లో దపాలుదపాలుగా వాడడం మంచిదని తెలిపారు.

పంటలకు ఈకెవైసి తప్పనిసరి

మండల రైతులు తప్పనిసరిగా పంటకు ఈ కేవైసీ చేయించుకోవాలని వ్యవసాయాధికారి విజయ భాస్కర్ తెలిపారు. ప్రతి రైతు భరోసా కేంద్రాల్లో రైతు సహాయక సిబ్బంది అందుబాటులో ఉంటారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు పంట నష్టపరిహారం కు పంట ఈ కేవైసీ తప్పనిసరి అన్నారు. . గ్రామంలో రైతులకు సిబ్బంది ఇస్తున్న శిక్షణలో సూచనలు పాటిస్తే రైతులు అధిక దిగుబడులు సాధించవచ్చున్నారు. 17 పంచాయతీల్లో ఇస్తున్న శిక్షణ పై రైతులు అవగాహన కలిగి ఉండాల న్నారు. రైతు ఆశించదగ్గ దిగుబడులను సాధించడంతోపాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుకోవచ్చు అన్నారు. మండలంలో అర్హత కలిగిన ప్రతి రైతుకు ప్రభుత్వం అందిస్తున్న అన్నదాత సుఖీభవ రుణం అందాయని ఆయన తెలిపారు.

వివాహ మహోత్సవానికి 'బొల్లినేని' హాజరు


పెద్దపాడులో వివాహానికి హాజరైన మాజీ ఎంఎల్ఎ బొల్లినేని

ప్రజాశక్తి -కలిగిరి :కలిగిరి మండలంలోని పెద్దపాడు గ్రామంలో వెల్లంకి కొండపనాయుడు శ్రీలక్ష్మీ దంపతుల కుమార్తె మాధురి, ప్రవీణ్ కుమార్ వివాహ మహోత్సవం ఇటీవల వైభవంగా జరిగింది. ఆ సందర్భంగా ఈ రోజు టిడిపి జాతీయ ఉపా ధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు బొల్లినేని వెంకట రామారావు నూతన వధూవరులను కలుసుకొని ఆశీర్వదించారు. వధూవరులకు సుఖసంతోషాలతో కూడిన దాంపత్య జీవితాన్ని కోరుతూ శుభాకాంక్షలు తెలిపారు.

'చెరుకూరు' రమణమ్మకు నివాళి

ప్రజాశక్తి -కలిగిరి

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చెరుకూరు శేషయ్య తల్లి రమణమ్మ పెద్దకర్మ కార్యక్రమంలో టిడిపి జాతీయ ఉపాధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు బొల్లినేని వెంకట రామారావు పాల్గొన్నారు. ఆమె చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించిన ఆయన, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.తరువాత గ్రామస్తులతో కొద్దిసేపు ముచ్చటించిన బొల్లినేని రామారావు, అభివద్ధి కార్యక్రమాలపై చర్చించారు. గతంలో ఆయన చేసిన అభివద్ధి పనులను గ్రామస్థులు గుర్తు చేసుకుంటూ కతజ్ఞతలు తెలిపారు.


రమణమ్మ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న 'బొల్లినేని'

ఉదయగిరికి గత వైభవం రానుందా !

ఉందిలే మంచికాలం ముందు ముందునా !! శాసనసభ్యులకు ప్రజలు అభినందనలు...

ప్రజాశక్తి - ఉదయగిరి

ఐదు శతాబ్దాల క్రితం విజయనగర రాజు శ్రీకష్ణదేవరాయల హయాంలో ప్రాభవ వైభవాలతో నిత్యకల్యాణం పచ్చతోరణంగా వర్ధిల్లిన నెల్లూరు జిల్లాలోని ఉదయగిరికి గత వైభవం మళ్లీ దక్కనుందని కొందరు, కాదు కలలో మాటేనని మరికొందరు తాజాగా చర్చించుకుంటున్నారు. రాయలకాలంలో రాజనాలు పండించిన ఇక్కడి భూములు పైరుపచ్చలతో కళకళలాడే రోజులు దగ్గరలోనే ఉన్నాయని ఆశావహులు ఆనందపడుతుండగా, పురవీధుల్లో రతనాలు రాశులుగా పోసి కారుచౌకగా అమ్మిన స్వర్ణయుగపు ఛాయలు వ ు ు ం ద ు న్నా య ు ని నియోజకవర్గంలోని ప్రజలు ఆశాభావం వ్యక్తపరుస్తున్నారు. ఉదయగిరి శాసనసభ్యుడు కాకర్ల సురేష్ నియోజకవర్గ అభివృద్ధికి ప్రణాళికబద్ధంగా ఆచరిస్తున్న కార్యాచరణ పనులే ఇందుకు తార్కాణంగా ఉదహరిస్తున్నారు.గత దశాబ్దకాలంగా పడకేసిన నియోజకవర్గ అభివృద్ధి పనులు రానున్న నాల్గేళ్లలో శరవేగంగా పుంజుకుని నిర్మాణాలు పూర్తిచేసుకుని సత్ఫలితాలు వస్తాయని వారు భావిస్తున్నారు. నెల్లూరు జిల్లాలో పెన్నానది జలాలు అందని నియోజకవర్గం ఉదయగిరి ఒక్కటే. సోమశిల ప్రాజెక్టు ఈ నియోజకవర్గానికి అతి సమీపంలో ఉన్నా ఈ ప్రదేశం హైలెవల్లో ఉండడం శాపమైంది. ఫలితంగా లిఫ్టు ఇరిగేషన్ ఒక్కటే శరణ్యమైంది. ఈ ప్రాజెక్టునుంచి ఐదు శతకోటి ఘనపుటడుగుల(టిఎంసి) నీటిని ఎత్తిపోతల విధానం ద్వారా మర్రిపాడు, దుత్తలూరు, వింజమూరు, కలిగిరి మండలాల్లో 70 వేల ఎకరాలకు సాగు, తాగు నీరందించే పథకం దశాబ్దాలుగా కార్యరూపం దాల్చలేదు. ఈ పథకం పూర్తయితే మరెన్నో వేల ఎకరాలలో భూగర్భజలం పెంపొంది పండ్లతోటలకు సమృద్ధిగా నీరందుతుందని రైతులు కళ్లలో ఒత్తులు పెట్టుకుని ఆశగా ఎదురు చూస్తున్నారు. వెలుగొండ ప్రాజెక్టు ద్వారా మరో రెండేళ్లలో సాగునీరందిస్తామని ఇటీవల ప్రకాశంజిల్లా పర్యటనలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకటించడం పట్ల రైతులు హర్షం ప్రకటించారు. ఉదయగిరి నియోజకవర్గంలోని పెద్దిరెడ్డిపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయరు వెలుగొండ ప్రాజెక్టులో భాగంగా నిర్మిస్తుండడంతో తద్వారా ఉదయగిరి, వరికుంటపాడు, దుత్తలూరు, మండలాలకు సాగునీరందనున్నాయి. 16 వేల ఎకరాల ఆయకట్టుగల్గిన గండిపాలెం ప్రాజెక్టు పరిధిలోని ప్రధాన కాలువలకు ఉపకాలువలు పూడిపోయి శిథిలమవడంతో ఆయకట్టుభూములకు నీరందడంలేదని స్థానిక శాసనసభ్యుడు ఇటీవల ప్రభుత్వం దష్టికి తెచ్చి నిధులు మంజూరుకు కషిచేయడంతో గండిపాలెం ప్రాజెక్టు ఆయకట్టురైతులు ఊపిరిపీల్చుకున్నారు.





అసెంబ్లీలో మాట్లాడుతున్న ఉదయగిరి ఎంఎల్ఏ కాకర్ల సురేష్

ఉదయగిరి నియోజకవర్గంలో తాగునీటి కొరత తీర్చేందుకు జల్ జీవన్ మిషన్ పథకం ద్వారా మంజూరైవున్న అనేక పథకాలు గత ఐదేళ్లుగా చాలావరకు నిర్మాణానికి నోచక ప్రజలు తాగునీటికి అల్లాడారని వాటి అమలుకు చర్యలు తీసుకోవాలని స్థానిక శాసనసభ్యుడు శాసనసభ వేదికగా ప్రభుత్వాన్ని కోరడంతో పథకాలు కార్యరూపం దాల్చి నియోజకవర్గంలోని ప్రతిఇంటికి కొళాయిల ద్వారా మంచినీరందుతాయని భావిస్తున్నారు.

ఉదయగిరి నియోజకవర్గ ప్రజలు ఇంతకాలం రైలుకూత వినే భాగ్యానికి నోచలేదని తరతరాలుగా బాధపడగా నడికుడి-వెంకటగిరి రైలుమార్గం త్వరలో కార్యరూపం దాల్చనుందని కేంద్రప్రభుత్వం ప్రకటించింది.ఈ మార్గం మొదటిదశ నిర్మాణం పూర్తయిందని, ప్రకాశం జిల్లా కనిగిరి వరకు రెండునెలల్లో రైలు పట్టాలెక్కనుందని గ్రీన్ సిగ్నల్ వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం తన వాటగా 50శాతం నిధులు కేటాయించేందుకు సుముఖత వ్యక్తంచేసినట్లు తెలుస్తుంది. తద్వారా ప్రకాశం జిల్లా పామూరు, వింజమూరు, ఆత్మకూరు, రాపూరు మీదుగా వెంకటగిరి వరకు రెండోదశ రైలుమార్గం నిర్మాణ పనులు వేగవంతం కానున్నాయి.

రహదారులు ప్రగతికి సూచికలంటారు. సీతారాంపురం- దుత్తలూరు జాతీయ రహదారి నిర్మాణం పూర్తి చేసుకొని ఇటీవల ప్రధానమంత్రిచే ప్రారంభం కాగా దుత్తలూరు వింజమూరు కావలి జాతీయరహదారి పనులు శీగ్రగతిన సాగుతూ త్వరలో పూర్తికానున్నాయి.ఇక మిగిలిన ప్రధాన రహదారి మార్గాలైన ఉదయగిరి-నందవరం , వింజమూరు-ఆత్మకూరు, కలిగిరి-సంగం వరకుగల లింకురోడ్లు విస్తరించేపనులపై స్థానిక శాసనసభ్యుడు కాకర్ల సురేష్ అసెంబ్లీ వేదికగా ప్రభుత్వానికి నివేదించారు. వాటిని ఆయన త్వరలో సాధిస్తారని ప్రజలు ఆశాభావం వ్యక్తంచేస్తున్నారు.

ఉదయగిరి దుర్గానికి పర్యాటక శోభ..


ఉదయగిరి దుర్గం

ప్రజాశక్తి - ఉదయగిరి

వెయ్యేళ్ల మహోన్నత చరిత్రను తన గర్భంలో దాచుకున్న ఉదయగిరి దుర్గానికి త్వరలో పర్యాటక గుర్తింపు దక్కనుందని జరుగుతున్న పరిణామాలు స్పష్టపరుస్తున్నాయి. పెన్నానదికి ఉత్తరాన నెల్లూరుకు వంద కిమీ దూరాన పర్యాటకుల కన్నుపడని లోకాన ఉన్న ఉదయగిరి దుర్గంపై ఇటీవల ప్రభుత్వ చల్లని చూపు పడింది. కేంద్ర నౌకాదళం రూ.600 కోట్లతో నిర్మించిన మిస్సైళ్లు స్పంధించే ఒక యుద్ధ నౌకకు 'ఉదయగిరి' అని నామకరణం చేసింది. ఈ నెల 26న ఈ నౌక జలప్రవేశం చేయనుంది. ఇటీవల విశాఖపట్నం నేవీ దళం సభ్యులు ఉదయగిరి దుర్గాన్ని సందర్శించి అధికారులతో స్థానికులతో చర్చించి చారిత్రక నేపథ్యాన్ని గుర్తించడం జరిగింది. తిరుమలగిరిని పోలిన ఉదయగిరి దుర్గం సముద్రమట్టానికి 3079 అడుగుల ఎత్తుండి ఆహ్లాదకర ప్రకతి రమణీయత కనువిందుచేస్తూ జలపాతాల హెూరుతో వన్యప్రాణుల నినాదాలతో వీనులవిందుగా ఉంటుంది. పల్లవులు , చాళుక్యులు, గజపతులు , విజయ నగర రాజులు, నవాబులు పరిపాలించిన ఉదయగిరి దుర్గం శత్రుదుర్భేద్యంగా ప్రసిద్ధికెక్కింది. దుర్భేద్యమైన కోట, మరో ఏడు కోట బురుజులు, దుర్గం చుట్టూ వందలకొలది బురుజులు, ప్రాకారాలు, అపురూపమైన చారిత్రక కట్టడాలు, అద్దాలమేడలు, గుర్రపు శాలలు ధాన్యపు గరిసెలు, ప్రార్థన మందిరాలు, రాజ ప్రసాదాలు తదితర కట్టడాలు కాలగర్భంలో శిథిలమై కనుమరుగవుతున్నాయి. చారిత్రక సంపదను పరిరక్షించి భావితరాలకు అందించే బాధ్యతలు ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయని చరిత్రకారులు ఆందోళన చెందుతున్నారు.

ఉదయగిరి దుర్గాన్ని పర్యాటక ప్రదేశంగా గుర్తింపు తెచ్చేందుకు నాటి స్థానిక శాసనసభ్యుడు, మంత్రి మాదాల జానకిరామ్ అవిరళ కృషి చేశారు. ముఖ్యమంత్రిని ఉదయగిరి దుర్గానికి రప్పించి ఇక్కడి విశిష్టతను వివరించారు. కేంద్రమంత్రిని హెలికాప్టర్లో దుర్గం చూపించి అభివద్ధికి సాయం కోరారు. అనేకమంది రాష్ట్ర మంత్రులను దుర్గంపై పర్యటించేలా కార్యక్రమాలు చేపట్టారు. ఫలితంగా ఇక్కడ విడిదిగహం మంజూరై %శీ%ది. వనప్రియ విడిదిగహం నిర్మాణం ప్రారంభించారు. కరెంటు లైను లాగించి వల్లభరాయని ఆలయం వరకు విద్యుత్తు సౌకర్యం కల్పించారు. దుర్గంపల్లి రోడ్డునుండి కోన వైపు దుర్గం పాదంమెట్ల వరకు మట్టిరోడ్డు వేశారు. కోటి రూపాయలతో అయ్యప్ప ఆలయ నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేశారు. రూ.2.50 కోట్లతో దుర్గం ఘాట్ రోడ్డు మంజూరైంది. రూ.40 లక్షలతో మొదటిదశ తారురోడ్డు పనులు పూర్తయ్యాయి. పట్టణంలోని శిథిలాలయాలు పునరుద్ధరించారు. మాదాల హయాంలో దుర్గం వెలిగిపోయింది. తదనంతరం వచ్చిన ఎమ్మెల్యేలు దుర్గం ప్రాధాన్యత విస్మరించడంతో ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయాయి. వనప్రియ విడిది గృహం పనులు అర్ధాంతరంగా ఆగిపోవడంతో శిథిలమైంది. రోడ్డు నిధులు దాదాపు రూ.రెండుకోట్లు దారిమళ్లాయి. ప్రస్తుత శాసనసభ్యుడు కాకర్ల సురేష్ మరో మాదాలగా అవతారమెత్తి ఉదయగిరి దుర్గంపై శ్రద్ధ కనపరుస్తున్నారు. దుర్గాన్ని పర్యాటక గుర్తింపు తెస్తానని ప్రకటించారు. కోటి రూపాయలతో దుర్గానికి వెళ్లే గుంతలరోడ్డును బాగుపర్చుటకు సిద్ధమయ్యారు. ఇటీవల స్థానిక రెవిన్యూ అటవీ ఇంజనీరింగ్ శాఖాధికారులు దుర్గం పర్యటించి రోడ్డు నిర్మాణానికి సర్వే పూర్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చూపుకూడా ఉదయగిరిపై పడింది. ఇటీవల జిల్లాకలెక్టరు అధ్వర్యంలో యోగాడే ఇక్కడి పురాతన శ్రీరంగనాయకులస్వామి ఆలయంలో నిర్వహించారు. ఉగాది ఉత్సవాలను ఇక్కడే ఈ ఏడాది నిర్వహించారు. ఇదే ఆలయంలో ఈ నెల 9న శ్రీనివాస కళ్యాణ మహెూత్సవాలు నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి దంపతుల సమక్షంలో వైభవంగా నిర్వహించారు. వైఎస్ రాజశేఖరెడ్డి ప్రభుత్వ హయాంలో ఇక్కడ శ్రీకష్ణదేవరాయల పంచ శతాబ్ది పట్టాభిషేక ఉత్సవాలు మూడురోజుల పాటు వైభవంగా జరిగాయి.ఇప్పటి వరకు తగినంతగా గుర్తింపేరాని ఉదయగిరి దుర్గానికి కాకర్ల సురేష్ హయాంలో నైనా గుర్తింపు లభించి పర్యాటక శోభతో ప్రకాశించి చారిత్రక సొబగుల సౌరభాలు వెదజల్లుతాయని స్థానికులు అభిలషిస్తున్నారు.



ఉదయగిరి దుర్గానికి పర్యాటక శోభ

ఉదయగిరి జిల్లా కోసం మంత్రివర్గ ఉపసంఘానికి వినతి

ప్రజాశక్తి - ఉదయగిరి:



నెల్లూరు, ప్రకాశం, కడప జిల్లాలలోని అత్యంత వెనుకబడిన మెట్ట మండలాలను కలిపి ఉదయగిరి జిల్లా ఏర్పాటు చేయాలని మంత్రుల ఉపసంఘాన్ని ఉదయగిరి జిల్లా సాధన కమిటీ కోరి వినతి పత్రం అందజేశారు. బుధవారం వెలగపూడి సచివాలయంలో జరిగిన జిల్లాల మండలాల పునర్వ్యవస్థీకరణ మంత్రుల ఉపసంఘం సమావేశంలో ఉదయగిరి జిల్లా సాధన కమిటీ నాయకులు పాల్గొని తమ వాదన వినిపించారు. రాష్ట్రంలోనే ఉదయగిరి నియోజకవర్గం అత్యంత వెనకబడివుందని, ఈ ప్రాంతం ఇతర ప్రాంతాలతో సమానంగా అభివృద్ధి చెందాలంటే జిల్లా చేయడం ఒక్కటే మార్గమన్నారు. తద్వారా సత్వర అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. వెయ్యేళ్ల మహోన్నత చరిత్రగల ఉదయగిరి ప్రాంతం స్వాతంత్ర్యం వచ్చిన నాటినుండి ప్రభుత్వ నిరాదరణకు గురైందని పేర్కొన్నారు. వ్యవసాయపరంగా పారిశ్రామికంగా ఎంతో వెనకబాటుకు గురైవున్న ఉదయగిరిని జిల్లాగా చేసి ప్రగతిపథం వైపుకు నడిపించాలని వారు మంత్రివర్గ ఉపసంఘాన్ని కోరారు. ఎంఎల్ఎ కాకర్ల సురేష్ ఉదయగిరి డివిజన్ మంజూరుకు కృషిచేస్తున్నారని వారికి తమ కమిటీ ధన్యవాదాలు తెలుపుతోందని వారు మంత్రి వర్గ ఉపసంఘం దృష్టికి తెచ్చారు. డివిజన్ ఏర్పాటుతో ఈ ప్రాంత సత్వర అభివృద్ధి సాధ్యపడదన్నారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని, ఉదయగిరి జిల్లా చేసే విషయం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిశీలిస్తామని మంత్రులు పి నారాయణ, సత్యకుమార్ తెలిపారని చెప్పారు. మంత్రివర్గ ఉపసంఘాన్ని కలిసినవారిలో ఉదయగిరి జిల్లా సాధన కమిటీ నాయకులు షేక్ దస్తగిరి అహమద్, జి. రామిరెడ్డి, రబ్బానీ ఉన్నారు.



అట్టడుగు వర్గాలకు అందని విద్య..

ప్రజాశక్తి-ఉదయగిరి

ప్రతి వ్యక్తి జీవితంలో వెలుగులు నింపేది విద్య. అటువంటి విద్య ను అందుకోవాలంటే సమాజంలోని అట్టడుగు వర్గాలైన ఎస్సి, ఎస్టి. బీసీ, మైనార్టీ విద్యార్థులకు అందని మేడిపండు లాగా ఉందని జన విజ్ఞాన వేదిక నెల్లూరు జిల్లా సీనియర్ నాయకులు షేక్ దస్తగిరి అహ్మద్, గాజులపల్లి రామిరెడ్డి, జిల్లా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి సీనియర్ నాయకులు బెజవాడ బాల గురువయ్య డిమాండ్ చేశారు. సమాజంలో ఉన్న అట్టడుగు వర్గాల ప్రజల రెక్కాడితేగానిడొక్క నిండని వారి పిల్లలు చదువుకోవాలంటే చాలా ఖర్చుతో కూడుకున్న విషయమని ప్రస్తుత సమాజంలో తేటతెల్లమవుతుందన్నారు. అందుకని ఉదయగిరి నియోజకవర్గ కేంద్రంలో అట్టడుగు వర్గాల విద్యార్థులకు హాస్టల్ వసతి కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ కళాశాలలో చదువుకునే ఎక్కువ మంది విద్యార్థులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులు ఉన్నారు. ఉదయగిరిలో హాస్టలను పెట్టి అందరికీ చదువుకోవడానికి సహాయ పడాలని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్‌కు జన విజ్ఞాన వేదిక మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ద్వారా తెలుపుతున్నామన్నారు. ఉదయగిరిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు సంబంధించిన విద్యార్థులు దాదాపు 1000 మంది ఉన్నారు. వారికి హాస్టల్ వసతి సౌకర్యం కల్పిస్తే వారు బాగా ఉన్నత చదువులు చదువుకొని జీవితాల్లో స్థిరపడడానికి మంచి ఉద్యోగాలు పొందడానికి అవకాశం ఉంటుందన్నారు.

యువ ఆంధ్ర కబడ్డీ న్యాయ నిర్ణీతగా మహేష్ ఎంపిక



ప్రజాశక్తి-కలిగిరి : వ్యవసాయ కుటుంబంలో జన్మించిన మట్టిలో మాణిక్యం గోసాల మహేష్ యువ ఆంధ్ర ప్రో కబడ్డీ సీజన్-1 రిఫరీగా ఎంపికయ్యాడు. కలిగిరి చెందిన మహేష్ గోసాల రామచంద్రయ్య, ఈశ్వరమ్మ లకు చెందిన పేదింటి యువ కిరీటంపై అవకాశం ఇచ్చిన ఆంధ్ర కబడి అసోసియేషన్ సెక్రటరీ శ్రీకాంత్, రెఫరీస్ బోర్డ్ చైర్మన్ బి.మురళి కుమార్‌కి అభినందనలు తెలిపారు. ఈనెల 15వ తేదీ నుంచి 25వ తేదీ వరకు విజయవాడలోని చెన్నుపాటి రామకోటయ్య మున్సిపల్ ఇండోర్ ఈ స్టేడియంలో జరిగే పై కబాడీ పోటీలకు రెఫరీగా వ్యవహరిస్తున్నట్లు మహేష్ (బాబి) తెలిపారు.

నూతన సొసైటీ అధ్యక్షులు వీరే..


చల్లా వెంకటేశ్వర్లు చైర్మన్ వింజమూరు పిఏసిఎస్


అల్లిక మధు చైర్మన్ గరిమన పెంట పిఏసిఎస్

ప్రజాశక్తి - ఉదయగిరి

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇటీవల ప్రకటించిన ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం (పిఎసిఎస్)లకు ఉదయగిరి నియోజకవర్గంలోని పది సొసైటీలకు చైర్మన్, డైరెక్టర్ లతో కూడిన త్రీమెన్ కమిటీని ప్రకటించారు. పిఎసిఎస్ త్రీ మెన్ కమిటీ సభ్యులుగా ఎన్నిక కావడానికి సహకరించిన ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి జిల్లా మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, నారాయణలకు సంయుక్తంగా ఎన్నికైన పిఎసిఎస్ చైర్మన్లు, డైరెక్టర్లు కృతజ్ఞతలు తెలిపారు. జలదంకి పిఎసిఎస్ చైర్మేన్‌గా కార్యావుల అప్పలనాయుడు డైరెక్టర్లుగా ముత్యాల మధుసూదన రెడ్డి, షేక్ బాబ్జి, కలిగిరి పిఎసిఎస్ చైర్మన్‌గా కదిరి రంగారావు, డైరెక్టర్లుగా గన్నమనేని శ్రీనివాసులు, సోము భాస్కర్ రెడ్జలదంకి పిఎసిఎస్ చైర్మేన్‌గా కార్యావుల అప్పలనాయుడు డైరెక్టర్లుగా ముత్యాల మధుసూదన రెడ్డి, షేక్ బాబ్జికలిగిరి పిఎసిఎస్ చైర్మన్‌గా కదిరి రంగారావు డైరెక్టర్లుగా గన్నమనేని శ్రీనివాసులు, సోము భాస్కర్ రెడ్డి, సిద్దన కొండూరు పిఎసిఎస్ చైర్మన్‌గా మెట్టుకూరు కష్ణజీవిరెడ్డి డైరెక్టర్లగా రాయ్యల కొండపనాయుడు, ఎస్.కె మౌలాలి, కుడుములు దిన్నపాడు పిఎసిఎస్ చైర్మన్‌గా బాసం నరసింహనాయుడు, మార్తల మాలకొండారెడ్డి, డబ్బుకొట్టు మాలకొండయ్య, గరిమిన పెంట పిఎసిఎస్ చైర్మన్‌గా అల్లిక మధు, డైరెక్టర్లుగా వేమిరెడ్డి నర్సారెడ్డి, వెలిగోటి కొండయ్య, గుడవలూరు పిఎసిఎస్ చైర్మన్ గా కుంకు మోహన్ రావు డైరెక్టర్లగా కే రాఘవులు,మాలేపాటి సరస్వతి, నందిపాడు పిఎసిఎస్ చైర్మన్ గా మండవ మధు డైరెక్టర్లగా ఎర్రం రెడ్డి మాలకొండా రెడ్డి, కాకర్ల చెన్నకేశవరెడ్డి, మారం రెడ్డి పల్లి పిఎసిఎస్ చైర్మన్‌గా సోమనబోయిన రాజశేఖర్, డైరెక్టర్లగా పెను బండి రఘురాములు, గొల్లపల్లి భాస్కర్ వరికుంటపాడు పిఎసిఎస్ చైర్మన్ గా గుర్రం గోవి, డైరెక్టర్ లాగా మానం కొండలరావు, ఎం.వెంకటేశ్వర్లు,వింజమూరు పిఎసిఎస్ చైర్మన్ గా చల్లా వెంకటేశ్వర్లు, డైరెక్టర్లగా గని శ్రీనివాసులు నాయుడు, కోడూరు నాగిరెడ్డి లను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసింది.


బాసం నరసింహనాయుడు చైర్మన్ కుడుములుదిన్నిపాడు పిఏసిఎస్


మెట్టుకూరు కృష్ణజీవిరెడ్డి చైర్మన్ సిద్ధన కొండూరు పిఏసిఎస్


మండవ మధు చైర్మన్ నందిపాడు పిఏసిఎస్


కుంకు మోహన్ రావు చైర్మన్ గుడవల్లూరు పిఏసిఎస్



కార్యావుల అప్పలనాయుడు చైర్మన్ జలదంకి పిఏసిఎస్


గుర్రం గోపి చైర్మన్ వరికుంటపాడు పిఏసిఎస్


సోమనబోయిన రాజశేఖర్ చైర్మన్ మారం రెడ్డిపల్లి పిఏసిఎస్


కదిరి రంగారావు చైర్మన్ కలిగిరి పిఏసిఎస్

అంగరంగ వైభవంగా వెంగమాంబ బ్రహ్మోత్సవాలు



జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా వెలుగొందుతున్న నర్రవాడ వెంగమాంబ పేరంటాలు


ప్రజాశక్తి -దుత్తలూరు

భక్తుల కొంగుబంగారంగా.. మెట్ట ప్రాంత ప్రజల ఆరాధ్య దైవంగా.. పతిభక్తికి ప్రతిరూపంగా.. కోరిన కోర్కెలు తీర్చే కలపవల్లిగా.. అంటరానితనం నిర్మూలన కర్తగా.. వలసవాసుల వరాల తల్లిగా.. విరాజుల్లుతున్న నర్రవాడ శ్రీ వెంగమాంబ పేరంటాలు బ్రహ్మోత్సవాలు ప్రతి ఏడాది జ్యేష్ఠ మాసంలో వచ్చే పౌర్ణమి తరువాత మొదటి ఆదివారం నుంచి ప్రారంభమై గురువారం వరకు ఐదు రోజులపాటు ఘనంగా జరుగుతాయి. ఈ ఉత్సవాలకు రాష్ట్రంలోని వివిధ జిల్లాలతో పాటు కర్ణాటక ,చెన్నై, పూణే, మైసూరు తెలంగాణ ప్రాంతాల నుండి కూడా లక్షలాది మంది భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో దేవాదాయ శాఖ అధికారులు మరియు పాలకమండలి అందుకు తగిన ఏర్పాట్లను ప్రతియేటా ఏర్పాటు చేస్తున్నారు.

వెంగమాంబ తల్లి జీవిత చరిత్ర..

దుత్తలూరు మండలం నర్రవాడ గ్రామపంచాయతీ మజీరా గ్రామం అయిన వడ్డేపాలెం వాస్తవ్యులైన పచ్చవ వెంగమ నాయుడు సాయమ్మ దంపతులకు శ్రీ రేణుకాదేవి అనుగ్రహంతో వెంగమాంబ జన్మించింది. వెంగమాంబకు చిన్నతనము నుంచి ఆధ్యాత్మిక చింతన ఉండేది వెంగమాంబ నర్రవాడకు చెందిన వేమూరు గురవయ్య నాయుడుతో తల్లిదండ్రులు వివాహం జరిపించారు. వివాహ అనంతరం భర్తకు అనుకూలంగా ఉంటూ ఆదర్శ దంపతులుగా ఉండేవారు. కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడేవారు. అభాగ్యులను ఆదుకుంటూ ఆదర్శ గృహిణిగా నిలిచారు. అగ్రవర్ణాలు దళితులను మంచినీటి బావుల వద్దకు రానివ్వని సమయంలో ఆమె నీటిని తోడి దళితులకు అందించేవారు. వారి కోసం బావిని కూడా తొవ్వించారు. ఇప్పటికీ ఆ భావిని వేమూరి వారి బావిగా పిలుస్తారు. ఒకరోజు ఆమె భర్త గురవయ్య నాయుడు పశువులను మేపుకునేందుకు గ్రామ సమీపంలోని అడవుల్లోకి వెళ్లారు. దానినే దొడ్డి కొండ అంటారు. అదే సమయంలో వెంగమాంబ స్నేహితులతో కలిసి పశువుల గడ్డి కోసం అడవికి వెళ్లారు. ఇంతలో అకాస్మాత్తుగా దొంగలు అటకాయించారు. దాంతో పెద్దగా కేకలు వేశారు. అడవిలో ఉన్న గురవయ్య అక్కడికి చేరుకొని దొంగలతో తలపడ్డారు. దొంగలు అందరినీ హతమార్చగా ఒక దొంగ బాటు ఈటితో గురవయ్య నాయుడు గుండెకు విసిరాడు దీంతో గురవయ్య నాయుడు తీవ్రంగా రక్తస్రావం మై స్పృహ కూలిపోయాడు. మూడు రోజులపాటు భార్య వెంగమాంబ గ్రామస్తులు ఎన్ని సపర్యలు చేసినా స్పృహలోకి రాలేదు. దాంతో వెంగమాంబ తన భర్త మరణించక ముందే ముత్తయిదువుగానే అగ్నిగుండ ప్రవేశం చేయాలని నిర్ణయించుకొని తల్లిదండ్రులను గ్రామస్తులను ఒప్పించి నర్రవాడ గ్రామ మధ్య భాగాన అందరూ చూస్తుండగానే అగ్నిగుండ ప్రవేశం చేసింది. ఆమె అగ్నిగుండా ప్రవేశం చేసిన తెల్లవారి అక్కడ వెంగమాంబ మంగళసూత్రాలు పైట కొంగు కాలకుండా ఉండడాన్ని గ్రామస్తులకు కనిపించాయి. అనంతరం వెంగమాంబ స్నేహితురాలు అయిన తుమ్మల పెదవెంగమ్మ బావగారు అయిన ముసలయ్య నాయుడికి కలలో కనిపించి తనకు దేవాలయం నిర్మించాలని కోరారు. అనంతరం వెంగమాంబ దేవాలయాన్ని నిర్మించారు. అప్పటినుంచి ప్రతి యేటా అమ్మవారి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి.





అమ్మవారి పెట్టుబడితో వ్యాపారం చేస్తే అధిక ఆదాయాలు :

శ్రీ వెంగమాంబ పేరంటాల దేవస్థానం తరఫున అమ్మవారికి నగదును భక్తులు అందజేస్తారు భక్తులు రూ.100 చెల్లిస్తే అమ్మవారి నగదు చిల్లర రూపంలో రూ.80 అందిస్తారు. ఈ నగదును వ్యాపారంలో పెట్టుబడి పెట్టి అధిక ఆదాయాలు వస్తాయనేది భక్తులకు నమ్మకం ఈ విధంగా అధిక ఆదాయాలు పొందిన భక్తులు అమ్మవారి దేవస్థానం అభివృద్ధికి తమవంతు సహాయ సహకారాలు అందజేస్తున్నారు. అమ్మవారి పేరుతో పలు జిల్లాల్లో రాష్ట్రాల్లో వ్యాపార సంస్థలు హెూటల్లో నడుస్తున్నాయి. అందరూ ఆర్థికంగా స్థిర పడి బ్రహ్మోత్సవాల సమయంలో అమ్మవారి దర్శనానికి ఇక్కడ చేరుకొని ముక్కులు తీర్చుకుంటున్నారు.

దేవస్థానానికి చేరుకునేది ఇలా..

దుత్తలూరు మండలం నర్రవాడలో దేవస్థానం ఉన్నది ఇక్కడకి చేరుకోవాలి అంటే నెల్లూరు నుండి దుత్తలూరు మీదగా పామూరు వెళ్లే మార్గంలో నర్రవాడలో దిగాలి. ఒంగోలు నుంచి కందుకూరు, పామూరు మీదగా దుత్తలూరు వెళ్లే మార్గాన మార్కాపురం పొదిలి నుండి వచ్చే భక్తులు కనిగిరి పామూరు మీదగా వెళ్లే మార్గాన కడప నుంచి బద్వేలు ఉదయ గిరి దుత్తలూరు మీదగా పామూరు వెళ్లే మార్గాన పోరమామిళ్ల నుంచి సీతారాంపురం ఉదయగిరి దుత్తలూరు మీదగా పామూరు కు వెళ్లే మార్గాన నర్రవాడ చేరు కోవాలి. అందుకు సంబంధించిన ఏర్పాట్లను ఆర్టీసీ అధికారులు బ్రహ్మోత్సవాల సందర్భంగా ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని వాకాడు, గూడూరు, నెల్లూరు ఆత్మకూరు, ఉదయగిరి, కావలి రాపూరు, కందుకూరు సూళ్లూరుపేట, వెంకటగిరి ప్రాంతాల నుండే కాకుండా పక్కనే ఉండే ప్రకాశం జిల్లాలోని కనిగిరి, పొదిలి నుండి కడప జిల్లాలోని బద్వేల్ నుండి బ్రహ్మోత్సవాలకు భక్తులు వచ్చేందుకు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయడం జరిగింది. మిగిలిన రోజుల్లో నెల్లూరు నుంచి వింజమూరు, దుత్తలూరు మీదగా పామూరు వచ్చే బస్సులలో నర్రవాడలో భక్తులు దిగవచ్చును.

బ్రహ్మోత్సవ కార్యక్రమాలు..

ఐదు రోజులు పాటు జరిగే అమ్మవారి బ్రహ్మోత్సవాలు ఆదివారం రోజున నిలుపు కార్యక్రమంతో ప్రారంభమవుతుంది. అదే రోజు సంతానం లేని మహిళలు అమ్మవారి ముందు వరపడతారు సోమ, మంగళ వారాలలో వెంగమాంబ గురవయ్య నాయుడుల రథోత్సవము బుధ వారం ఉదయం శ్రీ వెంగమాంబ గురవయ్య నాయుడుల కళ్యాణము పసుపు కుంకుమ ఉత్సవము అత్యంత శోభాయ మానంగా జరుగుతుంది. అదేరోజు రాత్రికి ప్రధానోత్సవం వివిధ రూపాలలో టపాసుల కాల్పులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయి. ఉత్సవాలలో చివరి రోజు గురువారం రోజున పొంగళ్ళు రాష్ట్ర స్థాయి ఎడ్ల బండ్లు లాగు ప్రదర్శనలు తదితర కార్యక్రమాలతో బ్రహ్మోత్సవాల ముగింపు జరుగుతుంది. బ్రహ్మోత్సవాలు జరిగే అన్ని రోజుల్లో అన్నదాన కార్యక్రమాలు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు డాక్టర్ తుమ్మల వెంకట సురేష్ బాబు, పచ్చవ వెంకయ్య, పచ్చవ కరుణాకర్ బాబు, పచ్చవ వెంకటేశ్వర్లు, వేమూరు ముసలయ్య, ఆలయ కార్యనిర్వహణ అధికారి వెట్టిగుంట ఉషశ్రీ తెలిపారు.

అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు పూర్తి ఉషశ్రీ

శ్రీ వెంగమాంబ తల్లి దర్శనానికి వివిధ ప్రాంతాల నుంచే వచ్చే భక్తులకు ఏడాది పాటు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని ఆలయ కార్య నిర్వహణ అధికారి ఉషశ్రీ పాలకమండలి ఆలయ సిబ్బంది తెలియజేశారు. అదేవిధంగా భక్తులు ఆలయ అభివృద్ధికి సహకరించి అమ్మవారిని దర్శనం చేసుకొని మొక్కులు తీర్చుకోవాలని ఆమె సూచించారు. అదేవిధంగా ఏడాది పాటు బ్రహ్మోత్సవాల కాకుండా మిగిలిన సందర్భాల్లో శ్రావణమాసం ,దసరా, కార్తీక మాసంలో ఆలయం అమ్మవారిని వివిధ రూపాల్లో ప్రత్యేక అలంకరణలతో పాటు వివిధ రకాల పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నామని ఆమె తెలియజేశారు.



ప్రజాశక్తికి శుభాకాంక్షలు
శ్రామిక ప్రజల నేస్తం ..
కష్టజీవుల కర దీపిక..
ఉద్యోగులకు బాసటగా నిలుస్తున్న
ప్రజాశక్తి దినపత్రికకు
45వ వార్షికోత్సవ మరియు ప్రజలందరికీ
స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలు
Happy Independence Day
ఎ.వాసు
మండల వ్యవసాయ అధికారి
వింజమూరు
షేక్.జహీర్
మండల వ్యవసాయ అధికారి
కలిగిరి
ఎం.శ్రీవాణి
మండల వ్యవసాయ అధికారి
జలదంకి
ముత్యాల శేషగిరి
సహాయ వ్యవసాయ సంచాలకులు
వింజమూరు
ఎన్.శ్రీహరి నారాయణ
మండల వ్యవసాయ అధికారి
కొండాపురం



ప్రజాశక్తికి శుభాకాంక్షలు
45 వార్షికోత్సవ శుభాకాంక్షలు
శ్రీ ఎ. అప్పాజీ
ఎంపిడిఓ, ఉదయగిరి
శ్రీ ఎస్.కె.కరిముల్లా
డిప్యూటీ ఎంపిడిఓ, ఉదయగిరి
సమాజ శ్రేయస్సు కోసం నిరంతరంగా
అక్షర సమరం సాగిస్తున్న
"ప్రజాశక్తి" దినపత్రికకు
45వ వార్షికోత్సవ మరియు ప్రజలందరికీ
స్వాతంత్ర్యదినోత్సవ
శుభాకాంక్షలు
శ్రీమతి సిహెచ్ నాగరత్నమ్మ
సర్పంచ్, అప్పసముద్రం
శ్రీ ఎస్‌డి.గౌస్ మొహిద్దీన్
సర్పంచ్, దాసరపల్లి
గ్రామ సచివాలయ సిబ్బంది
అప్పసముద్రం గ్రామ సచివాలయం, ఉదయగిరి మండలం



ప్రజాశక్తికి శుభాకాంక్షలు
45 వార్షికోత్సవ శుభాకాంక్షలు
15 AUGUST
ప్రతి అక్షరం ప్రజల పక్షంగా నిలిచి..
ప్రజాభిమానాన్ని సంపాదించుకున్న..
ప్రజాశక్తి దినపత్రికకు
45వ వార్షికోత్సవ
మరియు ప్రజలందరికీ
స్వాతంత్ర్యదినోత్సవ
శుభాకాంక్షలు
గోళ్ళ సురేష్
మండల విద్యాశాఖాధికారి, కలిగిరి



శుభాకాంక్షలు
45 వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రజాశక్తి దినపత్రిక ప్రగతిబాటన సాగాలని కోరుకుంటూ..
INDEPENDENCE DAY
ప్రజాశక్తి దినపత్రిక కు 45వ వార్షికోత్సవ
మరియు ప్రజలందరికీ స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలు
శ్రీ గోపి శ్రీనివాసులు
ఎంపిడిఓ, వరికుంటపాడు
టి.బోయమడుగుల గ్రామ సచివాలయం - వరికుంటపాడు మండలం
సిహెచ్. సురేష్ యాదవ్
పంచాయతి కార్యదర్శి, టి.బోయమడుగుల
ఎస్‌కె.ఎం. ఖాదర్ పాషా
పంచాయతి కార్యదర్శి, జడదేవి
జి.సంపూర్ణ
పంచాయతి కార్యదర్శి, టి.చెన్నంపల్లి
ఎస్‌కె.జుబేద బేగం
జి.ఎం.ఎస్.కె.
పి.హరినాధ్
ఎ.హెచ్.ఎ.,
ఎస్‌కె. ఫరీదా బేగం
ఎ.ఎన్.ఎం.,
ఎ.బాబురావ్
వి.ఎ.ఎ.,
బి.నరసింహా రావు
ఇ.ఎన్.ఎ.,



ప్రజాశక్తికి శుభాకాంక్షలు
45 Prajasakti Telugu Daily
ప్రజాశక్తి దినపత్రిక 45వ వార్షికోత్సవం
సందర్భంగా విలేకర్లకు మరియు
సిబ్బందికి వార్షికోత్సవ మరియు ప్రజలందరికీ
స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలు
పి.వి.రవీంద్రనాథ్
ఎ.ఇ., పంచాయతిరాజ్, కలిగిరి మండలం



శుభాకాంక్షలు
1981 - 2025 45 వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
15th INDEPENDENCE DAY
పత్రికారంగంలో ప్రకాశించే అక్షరతార
ప్రజాశక్తి దినపత్రికకు 45వ వార్షికోత్సవ మరియు
ప్రజలందరికీ స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలు
శ్రీ గోపి శ్రీనివాసులు
ఎంపిడిఓ, వరికుంటపాడు
కాంచెరువు గ్రామ సచివాలయం - వరికుంటపాడు మండలం
ఆర్.శివకుమార్
పంచాయతి కార్యదర్శి, గువ్వాడి
సిహెచ్.సురేష్ యాదవ్
పంచాయతి కార్యదర్శి, కాంచెరువు
ఎన్.జిలానీ
పంచాయతి కార్యదర్శి, ఇస్కపల్లి
పి.హరికృష్ణ
పంచాయతి కార్యదర్శి, ఎన్.బి. కాలనీ
పి.ఆదినారాయణ
వి.ఆర్.ఓ.,
ఎ.సురేఖ
ఎ.ఎన్.ఎం.,
ఇ.సుధాకర్
డబ్ల్యూ & ఇ.ఎ.,
బి.రమేష్ బాబు
వి.ఎస్.ఎ.,
ఎస్.కె.రంతుల్లా
వి.ఎ.ఎ.,
బి.శిరీషా
డి.ఎ.,
సిహెచ్.నవీన్
జె.ఎల్.ఎం.,
ఎస్‌కె.మస్తాన్
ఎ.హెచ్.ఎ.,



శుభాకాంక్షలు
Happy Independence Day
15 August
45th Anniversary
Prajasakti Telugu Daily
నిరంతర వార్తా స్రవంతి ప్రజాశక్తి
ప్రజల కోసం ప్రగతి కోసం
ప్రతినిత్యం నిష్పాక్షిక కథనాల మణిహారం
ప్రజాశక్తి దినపత్రిక - ప్రజాకోణంతో
ముందుకు దూసుకెళుతున్న ప్రజాశక్తి దినపత్రిక కు
మరియు పత్రికలో పనిచేస్తున్న విలేకర్లకు, సిబ్బందికి
45వ వార్షికోత్సవ మరియు
ప్రజలందరికీ స్వాతంత్ర్యదినోత్సవ
శుభాకాంక్షలతో...
ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
అభిమాని
(జి.కె.)
వరికుంటపాడు



ప్రజాశక్తికి 45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
45 వార్షికోత్సవ శుభాకాంక్షలు
శ్రీ ఎ.అప్పాజీ
ఎంపిడిఓ, ఉదయగిరి
శ్రీ కె.వెంకటేశ్వర రెడ్డి
సర్పంచ్, శకునాలపల్లి
శ్రీమతి కె.శ్యామలదేవి కృష్ణారెడ్డి
సర్పంచ్, పుల్లాయిపల్లి
ప్రతి నిత్యం అక్షర సత్యాలను చాటుతూ..
ప్రజల అవసరాలను.. ప్రజల కష్టాలను..
ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళేందుకు వారధిగా నిలిచిన
ప్రజాశక్తి తెలుగు దినపత్రికకు
45వ వార్షికోత్సవ మరియు
ప్రజలందరికీ స్వాతంత్ర్యదినోత్సవ
శుభాకాంక్షలు
శ్రీ ఎస్.కె.కరిముల్లా
డిప్యూటీ ఎంపిడిఓ, ఉదయగిరి
15 AUG HAPPY INDEPENDENCE DAY
గ్రామ సచివాలయ సిబ్బంది
శకునాలపల్లి గ్రామ సచివాలయం - ఉదయగిరి మండలం



ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
శుభాకాంక్షలు
45 Prajasakti Telugu Daily
ప్రజాశక్తి దినపత్రిక మరింతగా
దినదినాభివృద్ధి సాధించాలని
మనసారా కోరుకుంటూ..
ప్రజాశక్తి సిబ్బందికి 45వ వార్షికోత్సవ
మరియు ప్రజలందరికీ
స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలు
15TH AUGUST INDEPENDENCE DAY
ప్రజాశక్తి అభిమాని [ఎఫ్]
ఉదయగిరి